

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 20, మే, 2023 | 16 పేజీలు


# పొంచి ఉన్న రుతుపవనాల ముప్పు



కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం

రైతులను నిలువుదోపిడి చేస్తున్న మిల్లర్లు

లారీల కొరతతో రైతుల అవస్థలు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

వానాకాలం సమీపిస్తున్న తరుణంలో ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఏ గ్రామానికి వెళ్లి చూసినా ధాన్యం కుప్పలుగా ఉన్నాయి. మరోపక్క లారీల కొరతతో రైతులు సకాలంలో ధాన్యం బస్తాలు తరలించలేక ఇబ్బందులు పడుతూ ఆందోళన చెందుతున్నారు.

2 లో..

## జిల్లాలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ బృందం పర్యటన



16లో..






## మండుతున్న ఎండలకు.. జాగ్రత్తలు తప్పనిసరి



పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు

2 లో..











## ఈనెల 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు



16లో..

## జంట నగరాల్లో వీధికుక్కల బీభత్సం



2 లో..




# పొంచి ఉన్న రుతుపవనాల ముప్పు

(మొదటి పేజీ తరువాయి..)

అలాగే మిలర్ల యాజమాన్యం తాలు, తేమ రకరకాల పేరుతో ధాన్యాన్ని క్వింటాళ్ల కొద్ది దోపిడి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా మరికొన్ని గ్రామాల్లో ఇంకా వరికోత పూర్తికాకపోవడం, వర్షాలు దగ్గర్లోనే ఉండడం రైతుకు సంబందించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో నిల్వ ఉండడం రైతు వ్యవసాయ పనులు వచ్చే వానాకాలనానికి పూర్తికాకపోవడం ఇలా అనేక ఇబ్బందులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా లారీలు లోడ్‌చేసి ఫలానా మిల్లుకు పంపిస్తే అక్కడ దిగుమతి చేసే సమయంలో జాప్యం జరుగడం ఒకలారి దిగుమతి చేసేందుకు సుమారు 2నుండి 3రోజులు పడుతుందని ఇలా అయితే లారీ యజమానికి గిట్టుబాటు రావడంలేదని దీంతో కొనుగోలు కేంద్రానికి వచ్చిన లారీ మరోసారి రాకపోవడం ఇబ్బంది కలుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పంటను పండిస్తే నోటికి వచ్చిన పంటను కొనుగోలు కేంద్రాలల్లో విక్రయాలు జరుపాలంటే అక్కడ కూడా వివిధ కారణాలతో నిలువుదోపిడి చేస్తున్నారని ఇలాగైతే రైతు బతికేది ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటసాగు సమయంలో దిగుబడి కోసం అప్పులు తెచ్చి సాగుచేస్తే మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు దోపిడికి పాల్పడుతున్నారని ప్రతి బస్తాకు ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం సుమారు 40కిలోలు ఉండాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అవేమి పట్టనట్టుగా కొనుగోలు కేంద్రాలల్లో బస్తాకు 43నుండి 45కిలోలు తూకం వేస్తున్నారని ఇలాగైతే తీరని నష్టం రైతుకు వాటిల్లుతుందని అన్నారు. అధికారులు వివిధ ప్రాంతాలల్లో కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులను మోసం చేయద్దంటూ అక్కడ విధులు నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినా అవేం పట్టనట్టుగా వ్యవహరిస్తూ భారీమొత్తంలో రైతులను దోపిడి చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కొనుగోలు కేంద్రాల బాధ్యులు రుతుపవనాలు సమీపిస్తున్న తరుణంలో ఎప్పటికప్పుడు హామాలీ కూలీలతో రోజువారిగా కాంటాలు పెట్టించి త్వరితగతిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లర్లకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.





# మండుతున్న ఎండలకు..
# జాగ్రత్తలు తప్పనిసరి

**నడికూడ,ప్రభాతవార్త:**

ప్రస్తుతం ఎండలు విపరీతంగా కొడుతున్నందున ఉదయం 8 గంటల తర్వాత జనాలు భయటకు రావాలంటేనే జంకుతున్నారు. రోజూ 40 డిగ్రీలకు పైగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఎండ వేడిమికి జనాలు తట్టులేకపోతున్నారు.వడగాల్పులకు తట్టుకోలేక వడదెబ్బతో పలువురు అస్వస్తకు గురవుతున్నారు.ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకొని ఇండ్లలోనే ఉంటున్నారు.ఈ ఎండలకు రైతులు వ్యవసాయ పనులు సైతం ఉదయం పూటనే ముగిస్తున్నారు.వ్యవసాయ కూలీలు కూడా ఉదయం 5 గంటలకే పనులకు వెళ్ళి మళ్ళీ 11 గంటల వరకు ఇండ్లల్లో చేరుతున్నారు.మద్యాహ్నం 12 దాటిన తర్వాత రోడ్లపై ఎవరూ కనపడడం లేదు రోడ్లన్ని నిర్మానుశ్యంగా మారుతున్నాయి.తప్పనిసరి అయితేనే భయటకు వస్తున్నారు.ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నందున జనాలు తగు జాగ్రత్తలు తీసుకొని బయటకు వెళ్తున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు 6 గంటల వరకు కూడా ఎండ తీవ్రత తగ్గడం లేదు.రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువవుతుండడంతో తట్టుకోలేక ప్రజలు అల్లాడుతున్నారు. గత కొద్ది రోజులుగా ఎండ వేడిమిని తట్టుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండ వేడిమికి వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్దులు వడదెబ్బ తగలకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం మంచిది. తరుచూ మంచి నీళ్ళు తాగుతూ ఉండాలి.అంతే కాకుండా ప్రయాణీకులు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని ముఖాలకు రుమాలు లాంటివి వాడాలని డాక్టర్లు తెలుపుతున్నారు.

### జాగ్రత్తలు అవసరం : డా.అనూష, నడికూడ మండల వైద్యాదికారిని

ఎండలకు వడదెబ్బ తగలకుండా నడికూడ మండల వైద్యాధికారిని డా.అనూష తగు సూచనలు తెలిపారు.రానున్న 4,5 రోజులు ఎండ తీవ్రతలు ఎక్కువయ్యే అవకాశం ఉన్నందున అత్యవసమైతేనే భయటకు రావాలి బయటకు వెళ్ళేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సన్ గ్లాసెస్,క్యాప్ లాంటివి వాడాలన్నారు.శరీరంలో నీరు శాతం తగ్గితే డీహైడ్రేషన్ అవుతుంది కాబట్టి తరుచూ మంచి నీరు.కొబ్బరి బోండాలు,మజ్జిగ,ఓఆర్ఎస్,పండ్ల రసాలు తీసుకోవాలి.ఒంటికి వదులుగా ఉండే దుస్తులు వేసుకోవాలి.ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు భయటకు రాకుండా కష్టతరమైన పనులు చేయకుండా ఉంటే మంచిది.

# జంట నగరాల్లో వీధికుక్కల బీభత్సం

బాలుడిని బలికొన్న బల్దియా సిబ్బంది నిర్లక్ష్యం

మిన్నంటిన బాలుడి కుటుంబ సభ్యుల రోదనలు

కుక్క కాటుకు బెంబేలెత్తుతున్న పిల్లలు,పెద్దలు

నియంత్రణకు నోచుకొని మాంసం దుకాణాలు

పట్టించుకొని జీడబ్ల్యూఎంసి ఉన్నతాధికారులు

సీఎంహెచ్వోపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల డిమాండ్

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జంట నగరాల్లో జుట్టు ఊడి రోగాల బారిన పడిన పిచ్చి కుక్కల వీధి వీధులలో విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తూ అభం శుభం తెలియని పిల్లలను బలి కొనడమే కాకుండా పెద్దలను సైతం విచక్షణారహితంగా కరుస్తూ నగర వాసుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న జీడబ్ల్యూఎంసి అధికారులు పట్టించుకోక పోవడం లేదని గత కొంతకాలంగా ఫిర్యాదులు అందుతున్న బల్దియా సిబ్బంది నామమాత్రంగా కుక్కలను పట్టుకుంటున్నామని చెప్పడం వారికి పరిపాటిగా మారింది.ముఖ్యంగా వీధి విధిలో మాంసం దుకాణాలు ఏర్పాటు కావడం వాటి చుట్టూ వీధి కుక్కలు చేరి మాంసం దుకాణదారులు పనికిరాని మాంసాన్ని వదిలి వేయడం ద్వారా ఆ వీధి కుక్కల మాంసాహారానికి పూర్తిగా అలవాటు పడి మాంసాహారం లేని సమయంలో వాటి ఆకలికి పిల్లల నుండి పెద్దల వరకు బలవుతున్నారు.మాంసం విక్రయిస్తున్న దుకాణాలపై బల్దియా అధికారులు,సిబ్బంది సరైనా పర్యవేక్షణ లేకపోవడం కూడా ఒక కారణమని చెప్పుకోవచ్చు.నగరంలో రోగాల బారిన పడిన కుక్కలు, వీది వీధిలో స్వైర విహారం చేస్తుంటే వాటిని నియంత్రించడంలో జీడబ్ల్యూఎంసీ అధికారులు,సానిటరీ ఇన్స్పెక్టర్‌లు, సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని నగర ప్రజలు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రం గాని రాష్ట్రానికి వలస వచ్చి బతుకు తెరువుకై కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్న ఓ కుటుంబంలో బాలుడి మృతితో విషాదం నెలకొంది.హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణ కేంద్రంలో వీధి కుక్కలు అభం శుభం తెలియని 6 ఏండ్ల బాలుడిని అతి భయంకరంగా వీధి కుక్కలు కొరికి చంపేసాయి. శవమై ఉన్న ఆ బాలిడిని చూసి కుటుంబ రోదనలు మిన్నంటాయి. వివరాల్లోకి వెళ్లితే ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన కుటుంబాలు రైల్వే కాలనీలో చెట్ల కిందనే ఆవాసం ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు.శుక్రవారం ఉదయం చోటు అనే 6 సంవత్సరాల బాలుడు దుకాణానికి వెళ్లి వస్తుండగా వీధి కుక్కలు దాడి చేశాయి.బాలుడిపై ఏడెనిమిది కుక్కలు ఒకేసారిగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు.బాలుడి ముఖం, తల, చేతులు, కాళ్లు, మర్మంగాలపై





తీవ్రంగా గాయపరిచాయి. కుక్కల దాడిలో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కుటంబ సభ్యులు గమనించే లోపే కుక్కలు బాలుడి ప్రాణాలను తీసేశాయి. కాజీపేట వీధుల్లో ఉంగరాలను అమ్ముకుంటూ పొట్టపోసుకుందామని ముక్కుపచ్చలారని బాలుడు కుక్కల దాడిలో కన్నుమూయడం చూసిన ప్రతీ ఒక్కరిని కంటతడి పెట్టిస్తున్నాయి.

### సిఎంహెచ్వో పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల డిమాండ్...

హాయిగా పిల్లలతో ఆటలాడుకుంటూ చూస్తుండగానే శవమైన ఆ బాలుడి మృతదేహాన్ని ఒడిలో పెట్టుకొని అన్నా అంటూ ఓ చిన్నారి రోదిస్తున్న దృశ్యాలు ప్రచారం మాధ్యమాలలో వైరల్‌గా మారాయి.అభం శుభం తెలియని బాలుడు కుక్కల దాడికి బలి కావడం పై సర్వాత్రా విమర్శలు, ఆగ్రహావేశాలు జంట నగరాల ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి.సోషల్ మీడియాలో దృశ్యాలను చూసిన ప్రతీ ఒక్కరి హృదయం కదిలిపోతోంది, అయ్యో..! ఎంత ఘోరం జరిగిందంటూ బాధను వ్యక్తం చేస్తున్నారు.గత కొంతకాలంగా నగరంలో వరుసగా కుక్కల దాడిలో ప్రాణాలు కొల్పోతున్న ప్రభుత్వం పట్టించుకోదా?అంటూ ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కుక్కల దాడిలో నిత్యం ప్రజలు గాయాలపాలవుతున్నా ప్రభుత్వం నిద్రపోతూనే ఉందంటూ నెటిజన్లు ఘాటైన విమర్శలు చేస్తున్నారు.నగరంలో సంఘటనలు జరుగుతున్న ఏ మాత్రం పట్టించుకోకుండా మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్వో సమావేశాలకు కార్యాలయానికే పరిమితం అవుతున్నారని బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న అధికారులను వెంటనే వీధుల్లో నుండి తొలగించాలని ప్రజలు,ఇటు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేసిన నగర మేయర్ రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా

కుక్కల దాడిలో మరణించిన బాలుడి కుటుంబానికి వరంగల్ జీడబ్ల్యూఎంసీ తరుపున రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా మేయర్ గుండు సుధారాణి ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పోస్టుమార్టం నిమిత్తం చోటు మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎంకు తరలించారు.అనంతరం బాదిత కుటుంబ సభ్యులను యూపీలోని స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.





# నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ మిలీషియా డిప్యూటీ కమాండర్ అరెస్టు

**-వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో లెనిన్ కాలనీ - పూసుగుప్ప రహదారిపై చర్ల పోలీసులు, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో అనుమానాస్పందంగా తప్పించుకుని పారిపోతున్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం తర్రెం పోలీసు స్టేషన్ పరిధి కోమటిపల్లి పంచాయతీ ఆర్‌పీసీ మిలీషియా డిప్యూటీ కమాండర్‌ను పట్టుకుని ఆరెస్టు చేయడం జరిగిందని భద్రాచలం ఏఎప్పీ పరితోష్ పంకజ్ వెల్లడించారు. ఈ మేరకు భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ .. అదుపులోకి తీసుకున్న వ్యక్తి విచారించగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా తరెం పీపీఎస్ పరిధిలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన 28 సంవత్సరాలు కలిగిన సోడి దేవా అని, ఇతని తండ్రి పేరు లచ్చు అని వివరించారు. ఈ వ్యక్తి 2019వ సంవత్సరం నుండి నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కోమటిపల్లి ఆర్పీసీ మిలీషియా సభ్యుడిగా రిక్రూట్ అయ్యి గత సంవత్సరం క్రితం కోమటిపల్లి ఆర్పీసీ మిలీషియా డిప్యూటీ కమాండర్‌గా పనిచేస్తున్నాడని, ఇతను పూజారి కాంకేర్ కోమటిపల్లి ఆర్పీసీ మిలీషియా సభ్యులతో పాటు చర్ల ఎల్‌వోఎస్ దళ సభ్యులతో కలిసి గత సంవత్సరం అనగా 2022 జూలై ఆగష్టు నెలలో చర్ల మండలం పూసుగుప్ప అటవీ ప్రాంతంలో కూంబింగ్‌కు వచ్చే పోలీసులను చంపాలనే లక్ష్యంతో ప్రెజర్ మైన్స్‌ను అమర్చిన సంఘటనలలో పాల్గొన్నాడని, తెలంగాణ రాష్ట్రంలో నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయి ఆదరణ లేక తెలంగాణ ప్రాంతంలో విధ్వంసకర చర్యలకు పాల్పడడానికి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన అమాయక ఆదివాసీలను మిలీషియా సభ్యులుగా, దళ సభ్యులుగా మార్చి పార్టీ ఉనికి కోసం స్వార్ధ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని అన్నారు. మావోయిస్టు పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలనుకునే వారు భద్రాద్రికొత్తగూడెం జిల్లా పోలీసులు తలపెట్టి ఆపరేషన్ చేయూత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని స్వచ్ఛందంగా గాని, బంధు మిత్రుల ద్వారా కానీ తమ దగ్గరలోని పోలీసు స్టేషన్‌లో గాని, జిల్లా పోలీసు ఉన్నతాధికారులను గాని సంప్రదించాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా పోలీసు శాఖ తరుపున విజ్ఞప్తి చేశారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నల్లబెల్లి, మే 19, ప్రభాతవార్త
నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే ఆ ఫర్టిలైజర్ షాపు యజమానులపై సంబందిత శాఖ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని నల్లబెల్లి ఎస్ఐ ఎన్.నగేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పురుగుల మందుల షాపులు, విత్తన విక్రయ షాపులను శుక్రవారం వరంగల్ కమీషనరేట్ ఆదేశానుసారం స్థానిక పోలీసులు ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు పరిశీలించిన అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ షాపు యజమానులు రైతులకు విక్రయించే విత్తనాలు, పురుగు మందులకు సంబందించిన రషీదులను తప్పనిసరిగా అందించాలని ఈ నేపథ్యంలో ఏయే కంపెనీ విత్తనాలు, పురుగు మందులు సంబందించిన సూచిక బోర్డును రైతులకు అందుబాటులోనే ఉండేవిధంగా షాపు ఎదుట ఏర్పాటు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులను విక్రయిస్తే వారిపై సంబందిత శాఖ ద్వారా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు షాపు అనుమతులు రద్దు చేసేవిధంగా ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన పేర్కొన్నారు. వీరివెంట స్థానిక పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొని షాపు యజమానులకు సూచనలు ఇవ్వడం జరిగిందని ఎస్ఐ నగేష్ పేర్కొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నల్లబెల్లి, మే 19, ప్రభాతవార్త
మండల కేంద్రానికి చెందిన దేవి ఆటోమొబైల్స్ షోరూం యజమాని చల్ల దేవేందర్‌రెడ్డి తండ్రి చల్లా మల్లారెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందడంతో ఆకుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ముందుగా ఆయన ప్రార్థీవ దేహంపై పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరివెంట స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సంపేట పట్టణ మాజీ సర్పంచ్ నల్లా మనోహర్‌రెడ్డి, స్థానిక ఎంపిటిసి జన్ను జయరావు, పిట్టల శ్రీకాంత్, మైపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, గద్దె సారయ్య, తడుక అశోక్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకోర్పోలులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నెక్కొండ, మే 19, ప్రభాతవార్త
మండలంలోని చిన్నకోర్పోల్ గ్రామంలో వడ్లకొనుగోలు కేంద్రాన్ని సొసైటి చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో ప్రారంభించారు. నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ కర్ర వెంకట్‌రెడ్డి, గాదె భద్రయ్య, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అద్యక్షులు తొగరు వెంకన్న, దారావత్ శివరాం, సొసైటి డైరెక్టర్లు కొయ్యడ వెంకన్న, తేజావత్ గోపీనాయక్, లావుడ్య యాకూబ్, సౌరపు శ్రీనివాస్, రెడ్డబోయిన కుమారస్వామి, సీఈవో మోడెం సురేష్, రైతులు ఆంగోతు సేవ్యనాయక్, కిషన్, శ్రీనివాస్, సంపత్, దన్సింగ్‌నాయక్, భీమానయక్, సమ్మయ్య, అవోక్, అక్యనాయక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు నిరుపేదలకు వరం



దుగ్గొండి, మే 19, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు నిరుపేదలకు వరం లాంటిదని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావి గ్రామ పంచాయతీలో శుక్రవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండాలని దగ్గరలో ఉన్న కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందత్వాన్ని నివారించేందుకు ఈ శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కంటి పరీక్షలు చేసి కండ్ల జోళ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూస సమత రాజు, ఉపసర్పంచ్ బుడిగొండ సతీష్, డా.వనమాల, పంచాయతీ కార్యదర్శి వైనాల రాజు, ఆప్తాలమిక్ ప్రసన్నజ్యోతి, కారోబార్ ముస్కు రాజు, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాదం అయిన భూమిని పరిశీలించిన డీసీపీ



దుగ్గొండి, మే 19, ప్రభాతవార్త
వ్యవసాయ బావుల వద్దకు వెళ్లడానికి వివాదంగా మారిన భూమిని పరిశీలించడానికి వరంగల్ డీసీపీ కర్ణాకర్ భూమిని పరిశీలించారు. శుక్రవారం దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన చిట్టిరెడ్డి మహేందర్‌రెడ్డి తనకు ఉన్న వ్యవసాయ భూమి వద్ద బాటగా ఉన్న భూమి విషయంలో ఇతర రైతులకు వివాదం నెలకొంది. ఈ వివాదమైన భూమిని పోలీసు అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు, సిఐ సూర్యప్రసాద్, ఎంఆర్వో సంపత్‌కుమార్, ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపిటిసి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్ఏలు

### ముఖ్యమంత్రి రుణపడి ఉంటాం- వీఆర్ఏలు

కొత్తగూడ, మే 19, ప్రభాతవార్త
వీఆర్ఏలకు పే స్కేల్ ప్రకటించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రుణపడి ఉంటామని వీఆర్ఏలు శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం నాయకులు ఈసం స్వామికి మద్దతు పలికారు. వీఆర్ఏలు దుర్గం రవీందర్, చెన్నూరి రవి, అల్లెం సాంబయ్య, చెన్నూరి సురేష్, బోనగరి రాధకృష్ణ, చెన్నూరి సుశీల, కళావతి, చెన్నూరి నర్సయ్య, పిట్టల ఐలయ్య, శ్రీలత, చెన్నూరు యాకబాబు, ఈసం నంగయ్య, జోగ క్రాంతికుమార్, ఈగం పాపయ్యలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు

### డీఎల్‌పివో వెంకటేశ్వరావు

నర్సంపేట, మే 19, ప్రభాతవార్త
అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపడితే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయని డీఎల్‌పివో వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని రాములునాయక్‌తండా పంచాయతీ పరిధి నర్సంపేట, వరంగల్ ప్రధాన రహదారిని ఆనుకొని ఓ ప్రైవేటు డాక్టర్ నిర్మిస్తున్న ఫంక్షన్‌హాల్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టినప్పటికి స్థానికంగా గ్రామ పంచాయతీ అనుమతి అవసరమైతే టిసిసిపి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని ఇలా ఇష్టం వచ్చినట్లు అనుమతులు లేకుండా నిర్మాణం ఎలా చేపట్టారని డాక్టర్‌ను ప్రశ్నించారు. 15 రోజుల్లో అనుమతులు తెచ్చుకోవాలని అప్పటి వరకు నిర్మాణం నిలిపివేయాలని తెలుపగా అందుకు డాక్టర్ 15 రోజుల్లో అనుమతులు తీసుకుంటానని తెలిపారు. ఒక వేళ అనుమతి లేకుండా పనులు చేపడితే ఫంక్షన్ హాల్‌ను మూసివేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు మండల పరిషత్ ఎంపివో సుసిల్‌రాజ్, గ్రామ కార్యదర్శి ఉన్నారు.

## లేబర్ కార్యాలయ పరిధిలో ఉన్న పెండింగ్ క్లైయిమ్స్ విడుదల చేపిస్తా



### - బాధితులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, మే 19, ప్రభాతవార్త
నర్సంపేటలోని లేబర్ కార్యాలయ పరిధిలో చాలా వరకు క్లైయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించి ప్రభుత్వంతో మాట్లాడి సత్వరమే నిధులు విడుదల చేయించాలని కోరుతూ సంబంధిత బాధితులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని తన క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట లేబర్ కార్యాలయం పరిధిలో ఉన్న పెండింగ్‌లో ఉన్న అన్ని క్లైయిమ్స్‌ను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేస్తానని బాధితులు ఎవ్వరు ఆందోళన పడవద్దని భరోసానిచ్చారు. ఈ విషయం పలుమార్లు రావడం జరిగిందని, ఈ నెల 23న కలెక్టర్ సమక్షంలో పెండింగ్ క్లైయిమ్స్‌పై సమీక్షా సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. పెండిగ్ క్లైయిమ్స్ క్లియర్ చేయకపోతే సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోబడుతాయని సూచించారు.




# కామ్రేడ్ నాను నాయక్ ఆశయాలను ఆదర్శాలను ఉనికిపుచ్చుకోవాలి



**రాయపర్తి, మే 19, ప్రభాతవార్త**

గిరిజనుల, ఎస్సీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల కోసం ఎర్రజెండా చేతబట్టి కడవరకు పోరాడిన యోధుడు అమరజీవి కామ్రేడ్ గుగులోతు నాను నాయక్ అని, నాను నాయక్ ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. గిరిజన ముద్దుబిడ్డ ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు అమరజీవి కామ్రేడ్ గుగులోతు నాను నాయక్ ద్వితీయ వర్ధంతిని మండలంలోని జయరాం తండాలో పార్టీ డివిజన్ కార్యదర్శి మంద రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ నాను నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారి పాలకుల విధానాలతో అవినీతి రాజకీయాలలో పేద మధ్యతరగతి ప్రజలు సమిధులవుతున్నారని నీతి నిజాయితీ కష్టజీవుల కోసం పనిచేసే తపన కేవలం ఎర్రజెండా కార్యకర్తలకే ఉన్నదని అలాంటి వారిలో అగ్రగన్యుడు కామ్రేడ్ కూలీల కోసం శక్తి వంచన లేకుండా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అమరజీవి అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ చూపిన బాటలో అహర్నిశలు కృషి చేశారని ఈ క్రమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిలబడ్డారని తుదివరకు ఎంసిపిఐయు విస్తరణ కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నించాడని అన్నారు. ప్రజా ప్రతినిధి ఎన్నికైన ఎలాంటి దురాలోచనకు పాల్పడలేదని అలాంటి నాను నాయక్‌ను కరోనా కబలించిందే తప్ప ఆశయసాధనలో వనుతిరుగని యోధుడిగా చరిత్రలో నిలబడినాడు అన్నారు. పెరిగిపోతున్న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ వామపక్ష సామాజిక శక్తులు.

## సిఎం కేసిఆర్ చిత్రపటానికి విఆర్ఏల పాలాభిషేకం



**కాటారం, మే 19, ప్రభాతవార్త**

గ్రామ రెవెన్యూ సహాయకులను క్రమబద్దీకరణ చేయాలని రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో విఆర్ఏలు సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా విఆర్ఏల జిల్లా జేఏసీ కో-ఛైర్మన్ బందెల జితేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఏలు మూకుమ్మడిగా సంబరాలు చేసుకున్నారు. అనతరం జితేందర్ మాట్లాడుతూ..హామీల అమలు కోసం ఎదురు చూస్తున్న 23వేల మంది విఆర్ఏలకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలోపు పేస్కేలు వర్తింపజేస్తూ పదోన్నతులు వచ్చే విధంగా ఇతర శాఖలలో సర్దుబాటు చేస్తామని నిర్ణయం తీసుకొని వారి కుటుంబాలలో ఆనందాలు నింపిన సందర్భంగా సంబరాలు, పాలాభిషేకం కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. బోళాశంకరుడీల సిఎం కేసిఆర్ ఎన్నో ఏండ్ల కళను నిజం చేస్తూ క్యాబినేట్ సమావేశంలో పేస్కేల్ ఇస్తూ ఇతర శాఖలలో బదిలీకి ఆమెదం తెల్పడం ఆనందంగా ఉందని, ఈమేరకు రాష్ట్రంలోని విఆర్ఏల కుటుంబాలు కేసిఆర్‌కు రుణపడి ఉంటాయన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం లోగా జీఓ వెలువరించి తమ ఆనందాన్ని శాశ్వతం చేయాలని వారు కోరారు. తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పట్టి లక్ష్మణ్, బొడ్డు సతీష్, బోడ శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, బందెల చంద్రయ్య, గద్దల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం



**కాటారం, మే19, ప్రభాతవార్త**

కాటారం గ్రామ పంచాయతి పరిధిలో శుక్రవారం పారిశుద్ధ్య పనులను చేపట్టారు. స్థానిక ఎంపిడివో ఆదేశాల మేరకు గ్రామ పంచాయతి సిబ్బంది గ్రామంలోని పలు కాలనీలలో సైడ్ కాల్వలతో పాటు పరిసరాలను పరిశుభ్రం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేశారు.

## శ్రీకాళేశ్వరస్వామిని దర్శించుకున్న వైస్ చాన్సలర్



**కాటారం, మే19, ప్రభాతవార్త**

శాతవాహన యూనివర్సిటి వైస్ చాన్సలర్ మల్లేష్ దంపతులు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయంను సందర్శించారు. రాజగోపురం వద్ద అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం ఆలయ దర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డిలు శేష వస్త్రాలతో సన్మానించారు. అనంతరం అర్చకులు ఆశీర్వవచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విఆర్ఏలు



**మల్హార్‌రావు, మే 19, ప్రభాతవార్త**

విఆర్ఏలను రెగ్యూలరైజ్ చేస్తూ క్యాబినేట్ తీసుకున్న నిర్ణయంపై విఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు. విఆర్ఏల పేస్కేల్, రెగ్యూలరైజ్‌పై క్యాబినేట్ ఆమోదంపై శుక్రవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని తహశీల్దార్ కార్యాలయ వద్ద విఆర్ఏల జాక్ జిల్లా కన్వీనర్ ఏనుగు రాజబాబు ఆధ్వర్యంలో సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా జూన్ 2న పేస్కేల్ జీఓ విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మధు, సెక్రటరీ మహేష్, ప్రధాన కార్యదర్శి కుర్రే కుమార్, రవి, శ్రీను, వీరస్వామి, విఆర్ఏలు పాల్గొన్నారు.

## తాడిచర్లలో వైభవంగా బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలు

**-హోమ, కుంకుమ పూజలో పాల్గొన్న ప్రజలు**



**మల్హార్‌రావు, మే 19, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలో బొడ్రాయి ప్రతిష్టాపన(ఊరుకొలుపు) వేడుకలు అంగరంగ వైభశంగా నిర్వహిస్తున్నారు. గురువారం నుండి ప్రారంభమైన వేడుకలు శుక్రవారం హోమం, కుంకుమ పూజలను వేద పండితుల మంత్రోచ్ఛరణలతో వైభవంగా జరిగాయి. హోమ పూజలో కుటుంబ సమేతంగా ప్రజలు, మహిళలు, పెద్ద ఎత్తున హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూలక్ష్మీ, మహలక్ష్మీ, పోచమ్మ, పోతరాజుల విగ్రహాల ప్రతిష్టాపన వేడుకలు నేటి వరకు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నేడు శనివారం తాడిచర్ల ఓసిపి పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో మహ అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు భూసారానికి దిట్టా

**-మండల వ్యవసాయాధికారి ముంజ మహేష్ యాదవ్**

**-అందుబాటులో రాయితీపై విత్తనాలు**

**మల్హార్‌రావు, మే 19, ప్రభాతవార్త**



పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు భూసారం పెంచడంలో దిట్ట అని మండల వ్యవసాయాధికారి ముంజ మహేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 2023సీజన్‌కు గాను రాయితీపై 330క్వింటాళ్ల విత్తనాలు తాడిచర్ల పిఏసిఎస్, కొయ్యూరు ఆగ్రోస్ కేంద్రంలో విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వరి, మిర్చి పంట వేసే రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు తొలకరి దుక్కిదున్ని 45రోజుల తర్వాత పూత దశలో కలియ దున్నినచో నేల సారవంతం అయ్యి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. కావలిసిన రైతులు ఆధార్ కార్డుతో మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## వివాహ వేడుకలో బీర్ సీసాతో దాడి

**మహముత్తారం, మే 19, ప్రభాతవార్త**



మండలంలోని గండికామారం గ్రామం చింతలపల్లి వద్ద వివాహ వేడుకలో ఇద్దరు యువకులు గొడవపడ్డారు. భూపాలపల్లి మండలం గొల్లబుద్దారంకు చెందిన హరున్‌లాల్‌ని బూతం రాజు అనే వ్యక్తి బీర్ బాటిల్‌తో తల మీద కొట్టగా తల పగిలి రక్తస్రావం అయినట్లు తెలిపారు. వీరిని అడ్డుకొని విడిపించే ప్రయత్నం చేసిన నునావత్ నవీన్‌ని గొల్లబుద్ధారంకు చెందిన బూతం రాజు కొట్టి కింద పడేసి అతని కాళ్లు చేతులకు తీవ్ర రక్తస్రావం అయినట్లు తెలిపారు. ఈమేరకు అజ్మీరా హరున్‌లాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ దాసరి సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎంపీపీ

**రాయపర్తి, మే 19, ప్రభాతవార్త**



మండలంలోని కిష్టపురం గ్రామ ఉపసర్పంచ్ కత్తి సుజాత-రవీందర్‌ల మనుమరాలు ద్రితినేత్ర మొదటి పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం తొర్రూరులోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో జరుగగా ఈ వేడుకలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పూస మధు, టిఆర్ఎస్ నాయకులు సంకినేని నవీన్, సోమ నర్సయ్య, రవి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి




**చొప్పదండి ప్రభాతవార్త:**
విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని మండల విద్యాధికారి అంబటివేణుకుమార్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మథర్ థెరిస్సా ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో వేసవి సెలవుల సందర్బంగా విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే విద్యపై అభిరుచిని పెంచుకుంటే జ్ఞాపకశక్తి పెరగడంతోపాటు సమాజంలో అన్ని వ్యవస్థలపై అవగాహన కలుగుతుందని అన్నారు. వేసవి సెలవులను వృదా పోనివ్వకుండా సమ్మర్ క్యాంపు నిర్వహించిన సెయింట్ మథర్ థెరిస్సా యాజమాన్యాన్ని ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు సహాకారం తప్పకుండా అవసరమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు యోగ కరాటే తదితర రంగాలలో రాణించాలని అన్నారు. పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో 60 మంది విద్యార్థులు నెలరోజుల పాటు ఉచిత శిక్షణ పొందారని అన్నారు. విద్యార్థులకు గణితంపై, ఇంగ్లీష్‌పై సాంస్కృతిక కార్యక్రమాలపై శిక్షణ పొందిన ఉపాధ్యాయులతోని సమ్మర్ క్యాంపు నిర్వహించినమని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సూచించిన సూచనల మేరకు తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుర్మాచలం రత్నాకర్, పలువురు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్‌ను పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్ ఉపాధ్యాయ వర్గం ఘనంగా సన్మానించారు.

# ఉపాధి హామీ కూలీలకు రాగిజావ పంపిణి



**రామడుగు ప్రభాతవార్త:**
మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత ఎకు ్కవగా ఉండి దాహంతో కూలీలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా గోపాల్‌రావుపేట ఫిల్డ్ అసిస్టెంట్ రాజు శ్రీ లక్ష్మి నరసింహా స్వామి స్వచ్ఛంద సేవా సమితి గోపాల్‌రావుపేట వారికి సమాచారం అందించగా వెంటనే స్పందించిన స్వచ్ఛంద సేవా సమితి వారు చల్లని గ్లుకోజ్ వాటర్‌తోపాటు జావా సుమారు 150 మంది ఉపాధి హామీ కూలీలకు పంపిణి చేశారు. ఈ సందర్బంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి స్వచ్చంద సేవ సమితి అద్యక్షులు దాసరి కనుకయ్య, జనరల్ సెక్రటరీ దాసరి రవి శాస్త్రీ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా ఉపాధిహామీ కూలీలు తమకు రక్షణగా తెల్లని టవల్ తలకు చెవులకు కట్టుకుని ప్రతి 20 నుండి 30 నిమిషాలకు ఒకసారి గ్లూకోజ్ కలిపిన చల్లని నీరు ఎక్కువ తాగుతూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి స్వచ్ఛంద సేవా సమితి కోశాధికారి దాసరి మహేష్, జాయింట్ సెక్రటరి వడ్లూరి సిద్దు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ దాసరి సంపత్, తడగొండ మల్లేశం, స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు సిపెల్లి సురేందర్, ఆరెల్లి రాజశేఖర్, సీపెల్లి మధు, బారీ సంఖ్యలో ఉపాధీ హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణలు




**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణంలోని 1వ వార్డు, 2వ వార్డులలో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పనులను చెపట్టారు. ఈ మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ 1వ వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్, 2వ వార్డు కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్ ఆద్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1వ, 2వ వార్డులలో ఉన్నపారిశుధ్య పనులను చెపట్టారు. అనంతరం ఇండ్ల పరిసర ప్రాంతాలలో గల పిచ్చి మొక్కలను మట్టి కుప్పలను బ్లెడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, ఇంచార్జీ సానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ. అంజయ్య, జూనియర్ సహాయకులు పి. రవిందర్, ఎన్. రాజయ్య, ఇంచార్జీ సానిటరీ సూపర్‌వైజర్ ఆర్. కొమురయ్య, వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రెడ్ సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దాం

**- సిఐటియు జిల్లా కార్యదర్శి గణేష్**



**మంథని రూరల్ - ప్రభాతవార్త**
దక్షణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తెలంగాణ సాయుదపోరాట యోదుడు పుచ్చలపల్లి సుందరయ్య పేదవర్గాల కోసం ఎంతో సేవచేశాడని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సందరయ్య వర్దంతి సందర్భంగా మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో ఉపాధిహామి పనులు చేస్తున్న కూలీలవద్ద ఆయన వర్దంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవర్గాల వారి ఉపాధికోసం సుందరయ్య ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని రెడ్డి కులంలో జన్మించినను పేదవారిని కలుసుకోవటానికి రెడ్డి అనే పదాన్ని పేరునుండి తొలగించిన మహానీయుడన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి కార్మికుల హక్కుల కోసం పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించాడన్నారు. తెలంగాణ సాయుద పోరాటం ద్వార రజాకారులపైన పోరాటం చేసి 40వేల ఎకరాల భూమిని పేద ప్రజానీకానికి పంపిణీ చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిలా ్ల ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్, కూలీలు నాగలక్ష్మి, చంద్రయ్య, వెంకటి, పద్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలి




**ఎడ్యుకేషన్ కేయూ, మే19 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి శుక్రవారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో కేయూ ఫార్మసి కళాశాల ముందు ధర్నా చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ కుమార్‌లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు లెకర్చర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.ప్రసాద్, యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు డా.లక్ష్మారెడ్డి, డా.నరసింహులు,డా.చీకటి శ్రీనివాస్, డాక్టర్ మధుకర్‌రావు, డా.చంద్రశేఖర్, డా.ఓ.రవీందర్, డా. గడ్డంకృష్ణ, ప్రసన్నరాణి, లక్ష్మీ, డా.కల్పన, డా.సంగీత్‌కుమార్, శశిధర్, డా.మల్లేశ్, చాడ స్వామి, జరపుల చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేదావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**- పార్లమెంట్ నూతన భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి**

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**గంగాధరప్రభాతవార్త:**
గంగాధర మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ప్రపంచ మేదావి డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ మేదావి డా.బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట ఏర్పాటు అంబేద్కర్ పెట్టిన బిక్ష అని అన్నారు. పార్లమెంట్ నూతన భవానికి అంబేద్కర్ పెట్టాలని కోరారు. దేశానియ ఆస్తి యువత, యువత సన్మార్గంలో నడిచి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా 125 అడుగుల బారీ విగ్రహాన్ని మన రాజదానిలో ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ లొకిని ఎల్లయ్య, బిఆర్‌ఎస్ నాయకులు ద్యావ మదుసూదన్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు జివితాంతం రుణపడి ఉంటాం

**గంగాధర ప్రభాతవార్త:**
విఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేయాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నో రోజుల నుండి కలలు కంటున్న విఆర్‌ఎలను క్యాబినెట్ మీటింగ్‌లో రెగ్యూలరైజ్ చేయడంతో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు గంగాధర మండల విఆర్‌ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పండుగ

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట, మే 19, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి పండుగ జరుగుతుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో, నర్సంపేట నియోజకవర్గ ప్రజల అశీస్సులతో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నేను గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కక్కటిగా నెరవేరుస్తున్నాను అని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న గ్రామాలన్నీ అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. మండలాల్లోని గ్రామ గ్రామానికి బిటి రోడ్లుతో అనుసంధానం చేయడం జరుగుతుంది. వీటితో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల బిటి అండ్ సిసి రోడ్ల విస్తరణ పనులు కొనసాగుతున్నాయన్నారు. తద్వారా వ్యాపార రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రయాణం మరింత సులభతరం అవుతుందన్నారు. అందులో భాగంగా శుక్రవారం రూ.8 కోట్ల 1 లక్ష నిధులతో నర్సంపేట మండలంలోని పలు గ్రామాల్లో నూతన బిటి అండ్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి పండుగ జరుగుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు నేనిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాను అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 100 శాతం సిసి రోడ్ల నిర్మాణం చేస్తామన్నారు. మండలంలోని గ్రామ గ్రామానికి పూర్తి స్థాయిలో బిటి రోడ్లతో అనుసంధానం చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ త్వరలో పూర్తి చేసి నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను అని అన్నారు. రోడ్ల నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నిర్ణిత



సమయంలోనే రోడ్లను నిర్మించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జెడ్పిటిసి, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ అండ్ ఐటిడిఏ శాఖల ఈఈ, డిఈలు, ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

నర్సంపేట, మే 19, ప్రభాతవార్త

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు, కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డిలోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను కామ్రేడ్ పిఎస్ అని పిలిచే వారని



అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. పార్లమెంట్ సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు. ఆ సమయంలో పార్లమెంట్‌కు కూడా సైకిల్ మీద వెళ్లి ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్ననలు పొందాడు. నిజాంపాలన కాలంలో సాగాన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటంలో నాయకత్వం వహించిన వాళ్లలో ముఖ్యులు సుందరయ్య. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు. భూస్వామి విధానాలతో వ్యతిరేకంగా జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నేత అని అన్నారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, నాయకులు కలకోట అనిల్, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, గణిపాక ఇంద్ర, తాళ్లపెల్లి ప్రవళిక, ఉదయగిరి నాగమణి, లక్ష్మి, రాజేష్ కమల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గ పక్షపాతి సీఎం కేసీఆర్

నర్సంపేట, మే 19, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 23 వేల మంది రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ శుక్రవారం వీఆర్ఏల సంఘం(బీఆర్‌టీయు అనుబంధ) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలు అభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యోగ కార్మికుల కుటుంబాలు సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి వేతనాలు పెంచడమే కాకుండా అవసరమైన శాఖలలో పనిచేస్తున్న వారిని ఇప్పటికే ఎలక్ట్రిసిటీ రంగం, విద్యారంగం, వైద్యరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేసి ఇప్పుడు రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి వీఆర్ఏలు అందరూ రుణపడి ఉంటారని అన్నారు. అనంతరం నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం రాష్ట్ర అసోషియేషన్ అధ్యక్షుడు రాజులపాటి అశోక్, జిల్లా అధ్యక్షుడు ఐలేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, జిల్లా నాయకులు రాజేష్, రవి, డివిజన్ అధ్యక్షుడు శీలం రాజు, అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులువి. భిక్షపతి, స్రవంతి, రవి, అనిల్, సురేష్, శోభ, శ్రీలత, కృష్ణ ప్రసాద్, రాజశేఖర్, శ్రీను, సారయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మధ్య దళారులతో మోసపోవద్దు

దుగ్గొండి, మే 19, ప్రభాతవార్త



రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారుల వద్ద అమ్మి మోసపోవద్దని స్థానిక సర్పంచ్ శంకేషి శోభ కమలాకర్ అన్నారు. మండలంలోని బొబ్బిరోనిపల్లి గ్రామంలో శుక్రవారం మయూరి గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే ఎలాంటి మోసాలు ఉండవన్నారు. మద్దతు ధర ఏ. గ్రేడ్‌కు 2060, బి గ్రేడ్‌కు రూ.2040 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొలిపాక రజిత చంద్రమౌళి, ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్, సీసీ పద్మ, వీవోక కృష్ణవేణి, వీవో అధ్యక్షులు బొల్లం సావిత్రి, కార్యదర్శి కొనకటి సరోజన, కోశాధికారి బూర్గు లావణ్య, కొనకటి స్వామి, ఏడాకుల మాధవరెడ్డి, కొలిపాక మల్లేషం తదితరులు పాల్గొన్నారు. దేశాయిపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాషం పోషాలు, ప్రశాంతి మహిళా అధ్యక్షురాలు గన్నారపు రజిత, ఎఇవో రాజేష్, సీసీ బాబు, వీవో అధ్యక్షురాలు జ్యోతి, స్వరూప, వీవోఏ రజిత, రైతులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నాను నాయక్ మరణం బహుజన ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

నర్సంపేట, మే 19, ప్రభాతవార్త

నర్సంపేట ఎంసీపీఐ(యు) కార్యాలయంలో ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకులు అమరజీవి కామ్రేడ్ నానునాయక్ 2వ వర్ధంతి శుక్రవారం జరిగింది. తొలుత నాను నాయక్ చిత్రపటానికి ఎంసిపిఐయు నివాళులర్పించారు. అనంతరం నాగేల్ కొమురయ్య మాట్లాడుతూ గిరిజన పేద కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ నాయక్ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పరితపించాడని అన్నారు. అమరుడు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అడుగుజాడల్లో ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకుడిగా రైతాంగ ఉద్యమాలు నిర్మించాడని, ఆయన మరణం బహుజన సామాజిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ఎంసిపిఐయు నిరంతరం పోరాడుతుందని లాల్ నీల్ ఐక్యత కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు వంగాల రాగసుధ, ఎంసిపిఐయు నర్సంపేట కలకోట్ల యాదగిరి, డివజన్ కమిటీ సభ్యులు బుడిమే సురేందర్, కర్నె సాంబయ్య, ఎఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండీ మాషూక్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఎంపిపి



నెక్కొండ, మే 19, ప్రభాతవార్త

సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపిపి రమేష్ అన్నారు. మండలంలోని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం వైద్య అధికారి అరుణ్‌కుమార్ అద్యక్షతన నిర్వహించారు. పలంశాల పైన వారు సమీక్ష కొనసాగించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందుకు అనుగుణంగా సిబ్బంది ప్రజల్లో మమేకమై సేవలందిస్తూ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డిప్యూటి డీఎంహెచ్‌వో డా.ప్రకాష్, సర్పంచ్‌లు మాదాసు అనంతలక్ష్మి రవి, మైబూపాషా, ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు కర్పూరపు శ్రీనివాస్, లక్కాకుల సంతోషన, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపోను సందర్శించిన ఈడీ

నర్సంపేట, మే 19, ప్రభాతవార్త



ఆర్టీసి కరీంనగర్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానిక నర్సంపేట డిపోను సందర్శించి వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎం విజయమాధురి అధ్యక్షత వహించగా ఈడీ వెంకటేశ్వర్లు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. విధి నిర్వాహణలో ప్రయాణికులతో మరింత మర్యాదపూర్వకంగా ప్రవర్తించి ఆర్టీసి అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. ఈ సందర్భంగా విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన ఉద్యోగులకు ఈడీ వెంకటేశ్వర్లు శాలువతో సన్మానం చేసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్ఎంజె శ్రీలత, డీఎం విజయమాధురి, డిప్యూటి ఆర్ఎంవో కృపాకర్‌రెడ్డి, జడ్ఎస్‌టిసి ప్రిన్సిపాల్ మోహన్‌రావు అధికారులు సందర్శించారు.




## నాణ్యమైన విత్తనాలనే అమ్మాలి

### -నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
### -పసర ఎస్సై సిహెచ్.కరుణాకర్‌రావు

గోవిందరావుపేట ప్రభాతవార్త :



శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండల విత్తన డీలర్స్‌కి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పసర ఎస్ఐ సిహెచ్ కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలే అమ్మాలి అని, నకిలీ విత్తనాలు అమ్మే డీలర్లపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే విత్తన డీలర్స్ తగు స్టాక్ నిల్వ రిజిస్టర్స్ విధిగా అప్డేట్ చేయాలని, లైసెన్స్ పొంది ఉన్నా డీలర్స్ మాత్రమే రైతులకు విత్తనాలను అందించాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి లైసెన్స్ లేని విత్తనాలు ఎవరైనా విక్రయిస్తే పోలీస్ వారికి, మండల వ్యవసాయ అధికారికి తెలియజేయాలన్నారు. రైతులకు కచ్చితంగా ఇన్వైస్ బిల్స్ డీలర్స్ ఇవ్వాలి, విత్తనాలు వెరైటీ వారీగా ఎమ్మార్పీ ధరలు వారీగా రైతులకు కనిపించే విధంగా స్టాక్ బోర్డ్ పెట్టాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించి రైతుకు అధిక లాభాలు వచ్చేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్.గోపాల్‌రెడ్డి, డి.దాదాసింగ్, మండలంలోని విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## శైలజకు ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ఐ సురేష్



కన్నాయిగూడెం ప్రభాతవార్త:

పదవ తరగతి పరీక్షల్లో మండల ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన దబ్బకట్ల శైలజకు రూ.5వేల ఆర్థిక సహాయం కన్నాయిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ అందించారు. అనంతరం ఎస్ఐ సురేష్ శైలజను వారి తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. శైలజ గిరిజన గ్రామమైన మల్కపల్లికి చెందిన వెంకటేష్, లక్ష్మి దంపతుల ప్రథమ పుత్రిక అని, శైలజ బుట్టయిగూడెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదివిందని అన్నారు. శైలజ కన్నాయిగూడెం మండల టాపర్‌తో పాటు, ములుగు జిల్లాలోని 9 మండలాల్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను పొందలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి అశ్విని పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్ టూ తెలంగాణ

**-అక్రమ కలప రవాణా -ఇసుక లారీలో టేకు కలప -టేకు దుంగలను స్మగ్లింగ్ -రూ.10లక్షల కలప పట్టివేత -పరారీలో డ్రైవర్ -అటవీ సిబ్బందితో వెంకటాపురం అటవీ శాఖ కార్యాలయానికి తరలింపు**



వాజేడు, ప్రభాతవార్త :

పుష్ప సినిమాను తలదన్నేల అక్రమ కలప వ్యాపారానికి పాల్పడ్డాడు ఓ అక్రమార్కుడు. ఏజెన్సీలో ఇసుక క్వారీలో ఇసుక తరలిస్తున్న లారీలపై నిఘా లేకపోవడం, జిల్లా అధికారులు లారీలను ఎక్కడా తనిఖీ చేయకపోవడం గుర్తించిన ఓ లారీ యజమాని ఈ ధనార్జనే లక్ష్యం, అక్రమ కలప వ్యాపారానికి తెర లేపినట్లు తెలుస్తుంది. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి ఇసుక తరలింపు పేరుతో తెలంగాణకు భారీ స్థాయిలో అక్రమ కలప రవాణా జరుగుతున్నట్లు వెంకటాపురం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ములుగు జిల్లా వెంకటాపురం అటవీ శాఖ అధికారి చంద్రమోలి ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది వాజేడు లోటపేట గండి సమీపంలోని తెలంగాణ సరిహద్దులో కాపు కాసారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి తెలంగాణకు ఇసుక లోడ్‌తో వస్తున్న ఏపీ 16 టీబీ 5757 నెంబర్ గల లారీని తనిఖీ చేసేందుకు అటవీ శాఖ అధికారులు ప్రయత్నం చేశారు. అది గమనించిన లారీ డ్రైవర్, క్లినర్ పరారీ అయినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. అనుమానం వచ్చిన అటవీశాఖ అధికారులు ఇసుకను తొలగించగా భారీ స్థాయిలో టేకు కలప ఉన్నట్లు గుర్తించారు. సెక్షన్ అధికారి నారాయణ సహాయంతో లారీని వెంకటాపురం అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. 12 టైర్ల లారీలో టేకుకలప దంగలు, చెక్కలు పేర్చి అనుమానం రాకుండా వాటిపైన ఇసుకను పోశారు. అనుమానం రాకుండా పైన బరకం వేశారు. పకడ్బందీగా ఛత్తీస్‌ఘడ్ నుండి తెలంగాణ అక్రమ కలప రవాణాకు తెగబడ్డారు. పట్టుబడ్డ కలప విలువ సుమారు రూ.15లక్షలకు పైగా ఉంటుందని అటవీ శాఖ అంచనా వేస్తున్నారు. లారీని వదిలి డ్రైవర్ పరారీ కావడంతో లారీ ఎవరిది .. ఎక్కడ నుండి వచ్చింది, ఎన్ని సంవతరాలుగా అక్రమ కలప రవాణా జరుగుతుంది. అని అటవీ శాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. లారీపై ములుగు జిల్లా లారీ అసోసియేషన్ అని స్టీక్కర్ ఉండడంతో ములుగు జిల్లాలోని ఒక మండలంకు చెందిన లారీగా అధికారి నిర్ధారించుకుని విచారణ చేపట్టారు. ఈ దాడుల్లో వికాస్, ప్రసాదరావు, జగన్, హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరిలో మునిగి యువకుడు మృతి

వాజేడు, ప్రభాతవార్త :



మండల పరిధిలోని టేకుల గూడెంలో గోదావరి స్నానానికి వెళ్ళిన యువకుడు గోదావరిలో మునిగి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పేరూరు ఎస్సై హరీష్‌తెలిపిన వివరాల ప్రకారం కోయవీరాపురం గ్రామానికి చెందిన కొర్స నవీన్ 16 సంవత్సరాలు తన స్నేహితులతో కలిసి టేకులగూడెం గ్రామంలో వివాహానికి హాజరై అనంతరం టేకులగూడెం శివారులో గల గోదావరి నదిలో స్నానానికి వెళ్ళి ప్రమాదవశాత్తు మృతిచెందింది. మృతదేహాన్ని జాలర్ల సహాయంతో వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి బంధువులకు అప్పగించారు. మృతుని తండ్రి కొర్స నారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్టీ జాబితాలో 11బీసీ కులాలను చేర్చడాన్ని రద్దు చేయాలి



మంగపేట మే19, ప్రభాతవార్త

మంగపేట మండల కేంద్రంలో ఎస్టీ జాబితాలో కలిపిన 11బీసీ కులాలను రద్దు పర్చాలని కోరుతూ ములుగు ఎమ్మెల్యే సీతక్కకు ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు. గత ఫిబ్రవరి 10న అసెంబ్లీలో ఎస్టీ జాబితాలో 11బీసీ కులాలను చేర్చుతూ తీర్మాణం చేసిన దానిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఈనెల 25న ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో తల పెట్టిన ఆదివాసీ గిరిజన ఎమ్మెల్యేల ఇళ్ళ ముట్టడిలో బాగంగా సీతక్కకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తీర్మాణం రద్దు పర్చుటకు కుల సంఘాలను కోరారు.

ఈసందర్బంగా మాట్లాడుతూ ఈవిషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళుతానని మీ పోరాటాలకు నామద్దతు ఉంటుందని ఆదివాసీలకు గిరిజనుల వెనుబాటుకు గురవుతున్న ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం బాదాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కు తీసుకోవాలని సీతక్క అన్నారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు ఉన్నారు.

## మల్లూరు నరసింహా స్వామి దేవస్థానం హుండీ లెక్కింపులు



మంగపేట రూరల్ ప్రభాతవార్త:

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామివారి దేవస్థానం భక్తులు కానుకలు సమర్పించిన హుండీల లెక్కింపు కార్యక్రమంలో 10.2.2023న 8 హుండీలు, బ్రహ్మోత్సవములో ఈనెల 4న 5 హుండీలు ఏర్పాటు చేయడం జరిగింది. హుండీలు ఏర్పాటు చేసిన స్తలములు గర్భాలయం వద్ద, రమా సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద, వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద, దైత అమ్మవారు వద్ద, చింతామణి వద్ద మొత్తం 14 హుండీలు. శుక్రవారం హుండీలు లెక్కింపు చేయగా రూ.11,04,360 ఆదాయం సమకురింది. ఈ కార్యక్రమంలో దేవాదయ, ధర్మ న్యాయశాఖ, పరకాల డివిజనల్ పరిశీలకులు అనిల్‌కుమార్, ఆలయ చైర్మన్ ముకుంద, దేవస్థానం కార్యనిర్వాహన అధికారి, ఆలయ అర్చకులు, రాఘవచార్యులు, రాజశేఖర్ శర్మ, పవన్ కుమార చార్యులు, ఆలయ సిబ్బంది, శ్రీహారి సేవ సమితి వారు, భక్తులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా సమస్యపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



### ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

**మహబూబాబాద్, మే19, ప్రభాతవార్త**

మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలపై మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులతో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కలిసి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని మిషన్ భగీరథ పనులు వర్షాకాలంలో పనులు చేయడం వీలు కానందున వేసవిలో ముమ్మరంగా పనులు సాగుతున్నాయని కావున అక్కడక్కడ రోడ్డు పనుల వల్ల పైపులు పగిలిపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ప్రజలు సంబంధిత వార్డు కౌన్సిలర్ల దృష్టికి తీసుకోస్తే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు మున్సిపాలిటీ సిద్దంగా ఉందన్నారు. అలాగే పట్టణ ప్రజలకు ఎలాంటి నీటి సమస్య ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరువాగు వద్ద మోటర్లకు కరెంటు కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టణంలో పాడైపోయిన పాత పైప్‌లైన్లు తొలగించి కొత్తపైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నామని ఇదివరకు ఉన్న 9వేల నల్లాకనెక్షన్లు పెరుగుతున్న జనాభా దృష్ట్యా 21వేల కనెక్షన్‌లుగా మారుస్తున్నామని ప్రజలందరు గమనించాలన్నారు. పట్టణంలోని సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గుండా రాజశేఖర్, డిఈ ఉపేందర్, ఎఈ సురేష్, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వింత ఆకారంలో కోడి గుడ్లు

**దుగ్గొండి, మే 19, ప్రభాతవార్త**



దుగ్గొండి మండలం చాపలబండ గ్రామానికి చెందిన సింగనబోయిన శ్రీశైలంకు చెందిన ఒక పెరటి కోడి ఒకటి చిన్నగా మరొకటి పెద్దగా గుడ్డు పెట్టి ఆశ్చార్యానికి గురి చేసింది. ఈ వేసవి కాలంలో నాటుకోళ్ల గుడ్లు పెట్టుకాలంలో 60 నుండి 70 గ్రాముల వరకు ఉంటుంది. కానీ ఇటీవల ఉష్ణోగ్రత మార్పు వల్ల 8 గ్రాములు గుడ్లు పెట్టడంతో గ్రామస్తులు విస్మయానికి గురయ్యారు. ఒక గుడ్డు చిన్నగా, మరొకటి పెద్దగా పెట్టడంతో గ్రామస్తులు ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు.

# ప్లాట్ల దందాపై కలెక్టర్ సీరియస్

### వార్త కథనంపై స్పందన
### వెంచర్‌లను పరిశీలించిన కలెక్టర్
### అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
### వారం రోజుల గడువు

**భూపాలపల్లి, మే19, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 57 ఎకరాల్లో 13 అక్రమ వెంచర్‌లు వెలిసి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రియల్ దందాతో అమాయకులను దోచుకుంటున్నట్లు వార్త దినపత్రికలో గురువారం ప్లాట్ల దందా అనే శీర్షికన వార్త ప్రచురితం అయింది. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా శుక్రవారం స్వయంగా భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో ఏర్పాటు చేసిన పలు వెంచర్‌లను మున్సిపల్ కమీషనర్ అనిల్‌కుమార్, తహసీల్దార్ ఎండి ఇక్బాల్‌తో కలసి పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ఆయా ప్రాంతాల్లో లే అవుట్ నాల కన్వర్షన్ మున్సిపాలిటి అనుమతులు లేకుండా వెంచర్లు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేని 15 అక్రమ వెంచర్‌లను కలెక్టర్ పరిశీలన చేసిన అనంతరం పూర్తి అనుమతి పత్రాలు వారం రోజుల్లో చూపించని పక్షంలో నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటి పరిధిలో అనుమతులు లేకుండా 15 వెంచర్‌లు చేస్తుంటే మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.చీ

# మరణించిన కుటుంబానికి బియ్యం పంపిణీ

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 19:**

మండలములోని దామెర గ్రామానికి చెందిన సాతురి బాబు తల్లి ఎల్లవ్వ ఇటివల మృతిచెందగా కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు సాతూరి ప్రభాకర్ అధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేసి మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మరణించిన కుటుంబాలకు చేయూత నియ్యడం మానవ ధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇతర నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్ది రాజిరెడ్డి ఇంటిఎదుట పరుగుమందు డబ్బాలతో రైతుల ఆందోళన

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అధికార పార్టీకి చెందిన నర్మెట మాజీ పీఏసీఎస్ చైర్మన్ పెద్దిరాజిరెడ్డి ఇంటి ఎదుట బాధిత రైతులు పురుగుమందు డబ్బాలతో ఆందోళనకు దిగిన సంఘటన శుక్రవారం జనగామలో చోటుచేసుకుంది. ఘటనపై బాధిత రైతులు తెలిపిన వివరాలుఇ లా ఉన్నాయి. జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్‌కు చెందిన రైతులు వంగాల శంకర్, వంగాల గోవర్ధన్‌కు చెందిన సుమారు 11ఎకరాలకు పైగా వ్యవసాయ భూమిని మూడేళ్లక్రితం పెద్దిరాజిరెడ్డి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ సమయంలో అందచేసిన డబ్బులు తరువాత మరో రూ.11లక్షలకు పైగా బకాయిలు ఇవ్వాల్సి ఉందని వాపోయారు. రాజిరెడ్డిపై ఉన్న నమ్మకంతో పూర్తి డబ్బు ఇవ్వకున్నా ముందుగా రిజిస్ట్రేషన్ చేస్తే ఏళ్ల తరబడిగా తిప్పించుకుంటున్నాడని ఆగ్రహంతో వారు ఆవేదన వ్యక్తంచేశారు. మిగిలిన డబ్బులకోసం ఇంటికి వెళ్లితే కాలయాపన చేస్తు రూపు మాపు అంటూ ఇబ్బందలకు గురిచేస్తున్నాడని, చివరకు విసుగు చెంది బాధిత రైతులు అందరూ కూడా శుక్రవారం రాజిరెడ్డి ఇంటిముందు బైఠాయించాల్సి వచ్చిందని తెలిపారు. భూమి కొనుగోలు చేసిన తరువాత తమ పేరిట ఉన్న మరికొంత భూమిని ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేశాడని, ఇదేమిటని ప్రశ్నిస్తే పట్టించుకోవడం లేదన్నారని ఆరోపించారు. రాజిరెడ్డి బకాయిపడ్డ డబ్బులు ఇచ్చి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన పట్టాను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. డబ్బులు అడిగిన ప్రతీసారి పోలీస్‌స్టేషన్‌కు పంపిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నాడని ఆందోళన వ్యక్తంచేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా, సమాచారం తెలుసుకున్న పోలీసులుసంఘటన స్థలానికి చేరుకుని వారి చేతిలో ఉన్న పురుగుమందు డబ్బాలను తీసుకున్నారు. ఈవిషయమై ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

**– ఒక్కపైసా బాకీ లేను..: పెద్ది రాజిరెడ్డి**

రైతులు కావాలని తనను బదనాం చేస్తున్నారు. భూమి కొనుగోలు చేసిన సమయంలో వందశాతం డబ్బులు అందించాను. ఈవిషయం పలువురు సర్పంచ్‌ల ఎదుట తన ఇంటిముందు ఆందోళన చేసిన రైతులు ఒప్పుకున్నారు. డబ్బులు బకాయిలు లేకున్నా కావాలని రాద్ధాంతం చేయడం ఏమిటో తెలియడం లేదు. అదనంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు వచ్చిన ఆరోపణల్లో నిజంలేదు. అక్కడ ఇరిగేషన్ పరిధిలోనే ఆ భూమి ఉంది.





# కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తీసుకుందాం

### తెలంగాణా యువశక్తిని మేలుకొల్పుదాం
### రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు
### కాంగ్రెస్ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే సీతక్క

**మంగపేట మే19, ప్రభాతవార్త**

మంగపేట మండలం కమలాపురంలోని ఇంటెక్వెల్ వద్ద యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రవిచందర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క మాట్లాడారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొనే యువతీ యువకులు 7661899899కు మిస్డ్ కాల్ ఇవ్వాలని జూన్1 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె కోరారు. జూన్ 2న పాల్గొని 40బహుమతులు గెలుపొందాలని సీతక్క అన్నారు. హైద్రాబాద్‌లో ప్రియాంకా గాంధీ సంచలనాత్మకమైన యూత్ డిక్లరేషన్‌ను స్ఫూర్తిగా తీసుకుని నిరుద్యోగ యువకులను మేలుకొల్పు దిశగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నడుంబిగించాలని తెలంగాణా వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయి మాకు ఉన న్న బాదలు తీరుతాయని నమ్మిన యువకులను సీఎం కేసీఆర్ నట్టేట ముంచారని తెలంగాణా రాష్ట్రం ఇవ్వక ఇవ్వక ఒక నోటిఫికేషన్ ఇస్తే అది పేపర్ లీక్ అయ్యిందని తెలంగాణా రాష్ట్రం కోసం తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా స్వరాష్ట్ర సాధనకై లాఠీ దెబ్బలను ఓర్చుకుని పోరాటాల్లో కేసుల పాలైన వారిని పట్టించుకున్న పాపాన పోలేదని సీతక్క విమర్శించారు.

గడిచిన 9సంవత స్రాలు అవుతున్నా కేసీఆర్ పాలనలో యువకులు ఉద్యోగాలు రాక, తల్లిదండ్రులకు భారమై ఆత్మహత్యలు చేసుకున్నారని ఈరాష్ట్రంలో ఉందని తెలంగాణా ఇచ్చన కాంగ్రెస్ పార్టీని యువకులు ఆశీర్వదించి అండగా ఉండాలని సీతక్క కోరారు. హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ చేస్తాం అమరవీరుల ఉద్యమకారుల త్యాగాలను గుర్తింపు తెలంగాణా మలిదశ, ప్రాణాలు అర్పించిన యువతీ యువకులను ఉద్యమ అమర వీరులుగా గుర్ _ంచి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, తల్లికి తండ్రికి లేదా భార్యకు రూపాయలు 25వేల పెన్షన్ ఇవ్వాలని ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేయడంతో పాటు పారదర్శక ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు మొదటి ఏడాదిలోనే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు సీతక్క. మొదటి సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రతీ సంవత్సరం జూన్2 నాటికి అన్నీ శాఖల్లోని ఖాళీలతో ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించి సెప్టెంబర్17 వరకు ఉద్యోగ నియామకాలు చేస్తామని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగం అవకాశం కల్పించే వరకు రూపాయలు 4వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని దీనికి ప్రత్యేక చట్టంతో టీఎస్‌పీఎస్‌సీ ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ చేస్తామని అన్నారు అనేక విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్‌బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇస్సార్‌ఖాన్, ములుగు జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి దీకొండ కాంతారావు, కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదరి ్శ వల్లెపల్లి శివప్రసాద్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సాంబశివరావు, నర్రా కిశోర్, నల్లెల భరత్‌కుమార్, ఎంపెల్లి సమ్మయ్య, మురుకుంట్ల నరేందర్, ముత్తినేని ఆదినారాయణ, పల్లికొండ యాదగిరి, చాదమల్లన్న తిరుపతిరెడ్డి






# కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ కొండంత అండ

కార్యకర్తలే నా ఊపిరి

తెలంగాణ నిర్మాణంలో కార్యకర్తల పాత్ర మరువలేనిది

పార్టీలో కార్యకర్తలకు సముచిత స్థానం కలిపిస్తాం

తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



ప్రభాతవార్త-పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజవకర్గంలోని 18, 19 డివిజన్ల కార్పొరేటర్లు పస్కుల బాబు, ఓని భాస్కర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల ముందస్తు ఆత్మీయ సన్నాహక సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలను వారి వారి ఆర్థిక పరిస్థితి ఎదుగుదలకు కావాల్సిన తోడ్పాటును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వనా బిఆర్ఎస్ సర్కార్ ప్రజలకు గొప్ప పాలన అందిస్తుందని కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీ పట్టుకొమ్మలని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తలు పట్టుదలతో పనిచేస్తూ మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోయి వారికి అర్ధమయ్యే విదంగా వివరించాలని కోరారు. పార్టీ బలోపేతానికి డివిజన్ల వారికి చేపట్టాల్సిన చర్యలు, కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధిపై కూలాంకషంగా ఎమ్మెల్యే చర్చించారు. డివిజన్‌లోని సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే అందరి సమస్యల పరిష్కారం చూపి కాపాడుకుంటామని హామి ఇచ్చారు. డివిజన్లలో ఇప్పటికే పూర్తి స్థాయిలో రోడ్డు వేశామని మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామని మేము చేస్తున్న ప్రగతి మీ కళ్లముందే కనిపిస్తుందన్నారు. నాటి ఉద్యమం నుండి నేటి వరకు ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వనా దీక్షతో పని చేస్తున్నామని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని కార్యకర్తలందరికీ పార్టీలో ప్రభుత్వం సముచితమైన స్థానం కల్పిస్తామని ప్రభుత్వం పథకాలపైన దళితబంధు, గృహలక్ష్మి, డబుల్‌బెడ్‌రూమ్ ఇతర పథకాలలో అర్హులైన నిరుపేద కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. లీడర్లు కార్యకర్తల మధ్య సమనవయంతో పని చేసి మన పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలలో కొత్త పాలన అనే బేదం లేకుండా అందరం కలిసి కట్టుగా అని చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్ నాయకత్వనా ఇంత గొప్ప ప్రగతిని సాధించుకున్న మన దానిని ప్రజల్లోకి తీసుకొని పోయి వివరించాలని కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన ప్రభుత్వం అందిస్తున్నదని కార్యకర్తలుగా మనం మన ప్రభుత్వం చేసింది చెప్పుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ కుంచారపు రాజేందర్, బొట్ల సదానందం, డివిజన్ల అధ్యక్షులు గడ్డమీది రాజేష్, ఈబెల ఉమేందర్, బిఆర్ఎస్ నాయకులు జోగు చంద్రశేఖర్, గోరంట్ల మనోహర్, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమిపూజ పోస్టర్ ఆవిష్కరణ



ఖిలావరంగల్, మే19, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లిలో ఈ నెల 31న జరుగబోయే భూమిపూజ కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ఆహ్వానించడంతోపాటు ఆయన చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. మున్నూరుకాపులందరిని ఒకతాటి మీదకు తీసుకొచ్చి ఆహర్నిశలు శ్రమించి కొమురవెల్లి మల్లన్న ఆశీస్సులతో దిగ్విజయంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణ మున్నూరుకాపు కుల బంధువులందరికి ఆహ్వానం తెలుపడం కోసం ప్రతి జిల్లాకు ఇంచార్జ్‌లను నియమించి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. సత్రభవనం నిర్మాణం కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సత్రం నిర్మాణం కోసం భూమి విరాళం ఇచ్చినందున ఉప్పు పద్మ, డాక్టర్ ఉప్పు రవీందర్‌పటేల్, చైర్మన్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లం రవి, ముస్కామల్ల సుధాకర్, పొతు కుమారస్వామి, కేడలా జనార్ధన్, మర్రి శ్రీనివాస్, తొగారు వేణు, నీరుటి శ్రీహరి, పారిజాతం సంతోష్, వర్గం అనిల్, మంద అక్షిత్, పగడాల సతీష్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## సాధ్యంకాని హామీలతో రాష్ట్ర ప్రజలకు అన్యాయం

రాష్ట్రంలో మొదట మోసం చేసిందే దళితులను

రాష్ట్రంను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దే

వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

వరంగల్ ప్రభాతవార్త మే 19:

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సాధ్యంకానీ హామీలతో రాష్ట్ర ప్రజలను మొసం చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం బస్తీ నిద్ర కార్యక్రమంలో భాగంగా 41వ డివిజన్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం బిజెపి శ్రేణులతో కలిసి బస్తీ నిద్ర చేశారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ బూతు స్థాయి కమిటీలను జలోపేతం చేయడానికి డివిజన్ల వారీగా బస్తీ నిద్ర క్యారక్రమాన్ని చేపడుతున్నట్టుగా తెలిపారు. డివిజన్లోని బూత్ సాయి నాయకులను కలిసి బస్తీల్లో పర్యటించారు, అక్కడున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, నీటి సమస్య, వీధి దీపాల మరమ్మత్తు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు. రంగషాయిపేట నాగమయ్య గుడి ప్రాంతంలోని దళిత బస్తీలో సమస్యలు తాండవం చేస్తుంని తెలుసుకొని ఈవేదన వ్యక్తం చేశారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికార బిఆర్ఎస్ పార్టీ దళితులను మోసం చేస్తుందని దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, దళిత బందు లాంటి పథకాలు దళితుల అభ్యున్నతికి చేయూతనిస్తాయి కెసిఆర్ మాటను నమ్ముకుంటే హామీలకే పరిమితమై పోయాయని అన్నారు. చెట్టు పేరు చిప్పి కాయలు అమ్ముకునే చందంగా దళిత బందు పేరు చెప్పి దళితుల ఓట్లు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని, జనాభా ప్రతిపాదికన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌లు, ఎస్సీ డెవలప్మెంట్ ఫండ్ ఉండేవని అవి కూడా దళితుల కొరకు వినియోగించట్లేదని అన్నారు. బిఆర్ఎస్ మాయమాటలను దళితులు ఎప్పుడో గ్రహించారని మరలా మోసం పోకుండా పూర్తిగా చైతన్యం చెందారని రానున్న ఎన్ని కల్లో దళితుల తడాఖా ఏంటో చూపిస్తారని బిజెపి ఎప్పటికీ దళితుల అభ్యున్న తికి కొరకు పాటుపడే పార్టీ అని, దళితుల హక్కుల కొరకు నిరంతరంగా పోరాడుతుందని అన్నారు. బిజెపిలో దళిత మోర్చా విభాగము ఎప్పటికప్పుడు దళితులకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ అధ్యక్షులు పొడి శ్రీనివాస్, పోలేపాక జనార్ధన్, మైదం బాబురావు, మైదం సుదర్శన్, సామ విశాల్ రావు, మైదం వీరస్వామి, భాస్కర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## కుక్కల దాడిని మానవీయ కోణంలో చూడాలి

విచారం వ్యక్తం చేసిన కుక్కల ప్రేమికురాలు ఒంటెల సరోజ

వరంగల్ ప్రభాతవార్త మే 19:



కుక్కల దాడిని మానవీయ కోణంలో చూడాలి మనుషులపై జరుగుతున్న కుక్కల దాడిని ఖండించి జంతు ప్రేమికురాలు ఒంటెల సరోజ విచారం వ్యక్తం చేసారు. ఈ సంతర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో విశ్వాసానికి మారుపేరైన కుక్కలు ఈ రోజు అదే మనుషులను కరుస్తున్నాయంటే ఎక్కసారి దాని యొక్క మూలాలలోకి వెళ్లి విషయాన్ని అర్థం చేసుకోవాలని, గతంలో మన పెద్దలు మూగాజీవనం కుటుంబంలో ఒక్కటిగా చూసేవారని బాటి ఆహారం జీవనం మనలో ఒక భాగంగా ఉండేదని కానీ, ఈ రోజుల్లో అవి కరువైందని ఇప్పుడున్న ఆధునిక కాలంలో మూగజీవాలను జీవన ప్రక్రియలో విలువ నివ్వకపోవడం వాటికి మనకు ఎలాంటి సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్న తీరు, వాటికి ఒక బుక్కెడు బువ్వ వేసే స్థితికి ప్రజలు లేరని, మూగజీవీలతో ప్రేమ ఆప్యాయతలకు దూరమయ్యారని అందువలన అవి తిండి తిప్పలకు మానసిక స్థితిలో విశ్వాసం చూపించాల్సిన శునకాలు కరిచే స్థితికి చేరాయని, దీనికి పూర్తి బాధ్యత మూగజీవాలది కాదని తప్పంతా మనదే అని చెప్పుకొచ్చారు. ఇండ్లలో మనం తిన్నాక మిగిలిన ఆహారాన్ని తడి చెత్త పొడి చెత్త అంటూ వీధలో వస్తున్న టువంటి మున్సిపాలిటీకి ఇవ్వడం వల్ల కుక్కలకు అన్నం దొరకడం లేదని మున్సిపాలిటీ సిబ్బంది ఇండ్లలో మిడిలిపోయిన ఆహారాన్ని స్వీకరించవద్దని అవి వీదిలో ఉన్న టువంటి కుక్కలకు వేస్తే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని విజ్ఞప్తి చేశారు. మనుషులు వారు తింటున్న అన్నం సమయంలో కుక్కలను కూడా గుర్తించుకొని ఒక ముద్ద వాటికి కేటాయించాలని అన్నారు.

## ట్రాఫిక్ నియమాలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు

నంబర్ ప్లేట్‌పై మాస్క్, లేదా కనపడకుండా చేయడం నేరం

వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్

వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 19:

ట్రాఫిక్ నియమాలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్ హెచ్చరించారు. వరంగల్ సిపి ఎవి రంఘనాథ్ అడిషనల్ డీసీపీ కె.పుష్ప రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ లోని పలు సెంటర్లల్లో వాహన తనికీలు నిర్వహించి పలువురిపై కేసులు నమోదు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ నంబర్ ప్లేట్ కి మాస్క్ పెట్టి ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న 9 మంది వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఉద్దేశ పూర్వకంగా మోటార్ వాహనాల ముందర వెనక వైపు నంబర్ ప్లేట్స్‌కి మాస్క్ పెట్టి వాహనాలు నడుపుతుండగా వారిని పట్టుకొని మట్వాడ పోలీస్ స్టేషన్లో సెక్షన్ 420 ఐపీసి చేటింగ్ కింద కేసు నమోదు చేయించడం జరిగిందన్నారు. ఇక పై నగరంలో ఏ వాహనం అయినా నెంబర్ లేకున్నా, నెంబర్ ట్యాంపరింగ్ చేసినా ఇతరుల నెంబర్లు వేసుకుని తిరిగినా చిటింగ్ కేసులు తప్పవని హెచ్చరించారు.



## ప్రత్యేక శ్రద్ధతో పారిశుద్ధ కార్యక్రమం

పాల్గొన్న ఎంపీడీవో ఎల్ భాస్కర్



భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 19:

మేజర్ గ్రామ పంచాయతీ ముల్కనూర్లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం శుక్రవారం పంచాయతీ సెక్రెటరీ పూర్ణచంద్రరావు ఆధ్వంలో నిర్వహించిన కార్యక్రమంను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముల్కనూర్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారంతో ఉన్న అపరిశుభ్రతను మురుగు కాల్వల శుభ్రతకు మట్టితో నింపి గుంతలు లేకుండా చేయడం లాంటి పరిశుభ్రతకు కోసం పారిశుద్ధ కార్మికుల చేత ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం ఈనెల 17 నుండి 23 వరకు నిర్యహిస్తామని ఎంపీడీవోఎల్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ అప్పని పద్మ బిక్షపతి గ్రామపంచాయతీ సిబ్బంది పాదిశుద్ధ కార్మికులు పాల్గోన్నారు.

# కమ్యునిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య

**పాలకుర్తి, మే19 ప్రభాతవార్త :**

దక్షిణ భారతదేశ కమ్యునిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిటానయల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాజీవ్‌చౌరస్తాలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత వర్గంలో పుట్టిన అట్టడుగు వర్గాల హక్కులకోసం నిరంతరం పోరాటాలు చేశారన్నారు. 1936లోనే వ్యవసాయ కార్మికసంఘం స్థాపన రెక్కాడితేగాని డొక్కాడని అట్టడుగు వర్గాలైన దళితులు, ఆదివాసీ గిరిజనులు వృత్తిదారుల హక్కులకోసం పోరాటాలు చేస్తూ దున్నేవాడికి భూమికావాలనే నినాదంతో పోరాటాలు చేశారన్నారు. నేడు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలపై నేటి యువత



సుందరయ్యను ఆదర్శంగా తీసుకుని పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సోమసత్యం, సోమఅశోక్‌బాబు, మాసంపల్లి నాగయ్య, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపతన, ఒగ్గుల కొమురయ్య, మల్పరాజు, నరేష్, పరుశరాములు పాల్గొన్నారు.

**- లింగాలఘణపురంలో..:**

కమ్యునిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని పటేల్‌గూడెం-నెల్లుట్ల గుడిసెవాసుల కాలనీలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సింగారపు రమేష్ మాట్లాడుతూ కమ్యునిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు, కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలుపేరు పుచ్చలపల్లి సుందర రామిరెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చిరంజీవి, యాకయ్య, ఉప్పలయ్య, రేణుక,రాజేశ్వరి, సరిత, సుజాత, శ్రీను, రమేష్, రాజు, రవి, అంజయ్య పాల్గొన్నారు.

**-జఫర్‌గడ్‌లో..:**

దక్షిణ భారత కమ్యునిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని శుక్రవారం మండలకేంద్రంలో సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, మండల నాయకులు కాట సుధాకర్, నల్లతీగల శ్రీను, తాటికాయల రేణుక, అనిత, చిరంజీవి, రాజు, సురేష్ పాల్గొన్నారు.

# జనగామ వార్త

## కార్యకర్తలను కడుపులోపెట్టుకుని కాపాడుకుంటా

### - డబుల్‌ఇండ్లలో మొదటి ప్రాధాన్యత కార్యకర్తలకు

### -ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :**

తరిగొప్పుల మండకేంద్రంలోని స్థానిక రైతు వేదిక ప్రాంగణంలో పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరై మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కార్యకర్తలంతా కూడా తన కుటుంబ సభ్యులేనని, వారందనిని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని అన్నారు. సీఎం కేసీఆర్ ఆశీసులు తనకు ఉన్నాయని, జనగామ స్థానం తనకే సొంతమని ఇది కేసీఆర్ అన్న మాట అన్నారు. ప్రజల్లో నాపై పెరుగుతున్న అభిమానం, ఎదుగుదలను చూసి ఓర్చుకోలేని కొంతమంది ప్రతి ఎన్నికల సమయంలో బురద చల్లడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అనంతరం తరిగొప్పుల ఎంపీపీ జొన్నగోని అనిత సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుని బహుమతిగా ఇస్తామన్నారు. జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తరిగొప్పుల ప్రాంతంను సిద్దిపేట జిల్లాలో కలపాలని ఎన్నో ప్రయత్నాలు చేసినా ఎమ్మెల్యే మాత్రం తరిగొప్పులను మండలం చేయడమే కాకుండా జనగామ జిల్లాలో కలిసేలా చేయడానికి కృషిచేసి సాధించారని కొనియాడారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని మూడోసారి గెలిపించుకుంటామని నీళ్ల మంత్రిగా చూడాలనే కోరికను నిజం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నూరి, ఎంపీటీసీలుజూంలాల్, మంగ సర్పంచ్‌లు వీరేందర్, నంద్యానాయక్, రాజు, సుదర్శన్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నాయిబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో కేసీఆర్‌కు పాలాభిషేకం

**జనగామ టౌన్, మే19 ప్రభాతవార్త :**



దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఉన్న సెలూన్‌సావులకు 250యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం విజయవంతంగా అమలు చేస్తు మరొక కొత్తపథకం రూపుదిద్దిన ప్రభుత్వం అదే తెలంగాణ రాష్ట్రంలోని కులవృత్తులకు చేయూత నిస్తు వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న కుటుంబానికి రూ.ఒకలక్ష ఆర్థికసాయం ప్రకకటించడం హర్షణీయమని నాయిబ్రాహ్మణ సంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిల్లెల్ల గణేష్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్, ఉపాధ్యక్షులు జిల్లా కమిటీ నాయకులు వెంకన్న, ఆనంద్, అంజయ్య, శ్రీనివాస్, పరుశరాములు, త్రిలోక్, వినయ్, చిరంజీవి, ఉపేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజెవైఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి



**స్టేషన్‌ఘన్‌పూర్, మే19 ప్రభాతవార్త :**

స్థానిక ఎమ్మెల్యే రాజయ్య నియోజకవర్గంలోని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడి చేశారు. ఈసందర్భంగా పోలీసులు వారిని అరెస్టుచేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులకు పంట నష్టం జరిగి మిగిలిన ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుంటే ఎమ్మెల్యే రాజయ్య మాత్రం ఆత్మీయ సమ్మేళనాల పేరిట డీజేపాటలతో, కోలాటాలతో చిందులువేస్తు విందులు చేస్తున్నారని విమర్శించారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవుసం ఏనాడు బాగుపడదనే సామెత ప్రకారం నేడు రైతన్నను హరిగోస పెడుతున్నటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. ఎమ్మెల్యే రాజయ్య ఇకనైనా మేల్కొని రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యువమోర్చ, భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించార. కార్యక్రమంలో బీజెవైఎం స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షులు నునావత్ రాజ్‌కుమార్‌నాయక్, బీజెవైఎం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలనుపాక శరత్‌కుమారన, బీజెవైఎం జనగామ జిల్లా అధికార ప్రతినిధి పూండ్రు నవీన్‌రెడ్డి, బీజెపీ సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు ఇనుగాల కార్తీక్‌రెడ్డి, బీజేపీ జఫర్‌గడన మండల ప్రధాన కార్యదర్శి కోరుకొప్పుల నాగేష్‌గౌడ్, బీజెపీ ఎస్సీమోర్చ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత

**పాలకుర్తి, మే19 ప్రభాతవార్త :**

మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత ఇవ్వడానికి మండలకేంద్రాల్లో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో కుట్టు మిషన్ శిక్షణ తరగతులు రెండవ బ్యాచ్ ప్రారంభం కావడంతో కుట్టు మిషన్ శిక్షణ నేర్చుకోవడానికి వచ్చిన మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి



**జఫర్‌గడ్, మే19 ప్రభాతవార్త :**

రైతులకు నాణ్యమైన విత్తనాలు దుకాణదారులు విక్రయించాలని వర్ధన్నపేట సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం వర్ధన్నపేట మండలకేంద్రంలోని పలు విత్తనాల దుకాణాలు (వెంకటేశ్వర, మారుతి) మన గ్రోమోరన సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా షాపుల్లో ఆన్‌లైన్ బిల్స్, బిల్ బుక్‌లు, స్టాక్ రిజిష్టర్‌లు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేగాకుండా అధిక ధరలకు వితనతనాలు అమ్మినా చట్టరిత్యా చర్యలు తప్పవన్నారు. రైతులు వారు కొనెటప్పుడు తప్పనిసరిగా బిల్లును తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గింజను కొనుగోలు చేస్తాము

**స్టేషన్‌ఘన్‌ఫూర్, మే19 ప్రభాతవార్త :**



డివిజన్‌కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం నందు కామల్ల వెంకటయ్య అనే రైతు తన ధాన్యం కొనుగోలు విషయంలో ఆలస్యం జరుగుతున్నదని పురుగుల మందు డబ్బాతో గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా పక్కనే ఉన్న రైతులు అతనిని వారించిన విషయం పత్రికల్లో వచ్చిన సందర్భంగా సివిల్‌సప్లయ్ అధికారిణి రోజారాణి శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శిచారు. ఈసందర్భంగా ఐకేపీ కేంద్రం ఇన్‌చార్జి ఏపీఎం ఏఈఓల నివేదిక కోరగా కామల్ల వెంకటయ్య ధాన్యం ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా లేనందున రంగుమారిన గింజలు ఉండడం వలన ధాన్యం టోకెన్ జారీ చేయడంలో సంబంధిత ఏఈవో నిరాకరించారని తెలిపారు. అలాగే ఏఈవో ఆ ధాన్యాన్ని మరోమారు పట్టి తాలు గడ్డి పోయే విధంగా శుభ్రం చేయమని రైతుకు చెప్పడం జరిగిందన్నారు. కానీ వాస్తవంగా రైతు ఆత్మహత్య చేసుకోవాల్సిన విధంగా అతనికి ఎలాంటి ఇబ్బందులకు గురిచేయలేదని తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని డీసీఎస్‌వో తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లయ్ డీటీ శ్రీనివాస్, ఏపీఎం కవిత, ఏఈవో రేష్మ, రైతులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్టు నమోదుచేస్తాం..

**జనగామ, మే19 ప్రభాతవార్త :** నకిలీ విత్తనాలు చలామణి అవుతునానయన్న సమాచారంతో కొన్నిరోజులుగా పోలీసులు పలు వ్తితన షాపుల్లో తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లాకేంద్రంలోని విత్తన షాపులను జనగామ పోలీసులు ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్ పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని, రైతులకు న్యాయమైన గుర్తింపు కలిగిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేయాలని దుకాణదారులను హెచ్చరికలు జారీచేశారు. అనంతరం రైతులకు కొనుగోలుసెంటర్లలో తనిఖీలు నిర్వహించి రైతుల సమస్యలను పరిశీలించి ఏవైనా ఇబ్బందులు కలిగి ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని రైతులకుసూచించారు.

**-పాలకుర్తిలో..**

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్టు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రంలోని పలు విత్తన విక్రయ దుకాణదారులను ఎస్ఐ శ్రీకాంత్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి స్టాక్‌రిజిష్టర్‌లను పరిశీలించారు.



ఈసందర్భంగా విత్తన విక్రయ దుకాణాలలో విత్తనపు సంచులలో ఎక్స్పైరీ డేట్ ముగిసిన విత్తనాలు, నకిలీ విత్తనాల సంచులను తనిఖీ చేశారు. కాలంచెల్లిన విత్తనపు సంచులు రైతులకు విక్రయిస్తే పీడీ యాక్టు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్టు నమోదు

**-ఏసీపీ డి.రఘుచందర్**



**స్టేషన్‌ఘన్‌పూర్, మే19 ప్రభాతవార్త :** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్టు నమోదు చేయడం జరుగుతుందని ఏసీపీ డి.రఘుచందర్ ఫర్టిలైజర్ సాపు యజమానులను హెచ్చరించారు. శుక్రవారం డివిజన్‌కేంద్రంలోని తిరుమల, మమత ఫర్టిలైజర్ షాఉలను అలాగే ఇప్పగూడెం గ్రామంలో ఆంజనేయ ఫర్టిలైజర్ షాపును ఏసీపీ తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఖరీఫ్‌సీజన్‌లో రైతులు వేసే పంటలకు మందుల షాపుల యాజమాన్యం వారు నకిలీ విత్తనాలు అలాగే కాలపరిమితి తీరిన విత్తనాలను విక్రయించవద్దని సూచించారు. అదేవిధంగా రైతులు తాము తీసుకున్న విత్తనాలకు దుకాణం దారుని వద్దనుంచి రశీదు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా అపరిచితులు గ్రామాల్లో నఖిలీ విత్తనాలు అమ్మితే రైతులు వెంటనే స్థానిక సీఐ నెంబర్ 8712685207, ఎస్ఐ నంబర్ 8712685261 లకు డయల్‌చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రాఘవేందర్, ఎస్ఐలు బండి శ్రావణ్‌కుమార్, రాజమౌళి, కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అధికారులు

**పాలకుర్తి, మే19 ప్రభాతవార్త :** మండలంలోని పాలకుర్తి, మల్లంపల్లి, వావిలాల, విస్నూరు, చెన్నూరు గ్రామాల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతులు తాలు లేకుండా మ్యాచర్ వచ్చేవిధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, సహకార శాఖ పాడి మానిటరింగ్ ఆఫీసర్ గుగులోతు శంకర్‌నాయక్, తహసీల్దార్ పాల్‌సింగ్, సొసైటీ సీఈవో ఆర్.సత్యనారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం



**పాలకుర్తి, మే19 ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ గతంలో వీఆర్ఏలకు ఇచ్చిన హామీ ప్రకారంగా వీఆర్ఏలందరిని క్రమబద్ధీకరిస్తారని ప్రమోషన్ కూడా కల్పిస్తామని కొత్త సచివాలయం తొలి కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసినందుకు తాను శుక్రవారం సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు మండల వీఆర్ఏ సంగం తరుపున పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరినసంగరావు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మారెపల్లి, కోశాధికారి కట్లసుభాష్ దాసు, మహిళ అధ్యక్షురాలు రూపాని బేబి, రమేష్, యాకయ్య, వినోద్, బాలకృష్ణ, శ్రీశైలం, నాగరాజు, సాగర్, అన్వేష్, రాములు పాల్గొన్నారు.

**- స్టేషన్‌ఘన్‌పూర్‌లో..**

వీఆర్ఏల ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని, పేస్కేలు ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్న సందర్భంగా శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏల మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలోసీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర కేబినెట్లో నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో

**- రఘునాథపల్లిలో..**

సీఎం కేసీఆర్ వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు యాకూబ్ ఆధ్వర్యంలో వీఆర్ఏలు అంతా కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల కార్యదర్శి నాసగోని చంద్రకళ, సలహాదారులు మంజుల, ఇమ్మడిశెట్టి అశోక్, జి.శ్రీనివాస్, వినోద, కళ్యాణి, అంజలి, శ్రీకార్, నాగేష్ పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**లింగాలఘణపురం, మే19 ప్రభాతవార్త :** మండలంలోని నెల్లుట్లలోని భ్రమరాంబ కన్వెన్షన్ లో మండలపార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్‌పార్టీ లింగాలఘణపురం మండల కళ్లెం క్లస్టర్ 2 ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయన్య మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలతో పార్టీ కుటుంబ సభ్యులతో మమేకమయ్యేందుకు కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకోవడానికి పార్టీ శ్రేణులు ఆత్మీయంగా కలుసుకోవడానికి ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్‌లాంటి పార్టీ దేశంలో లేదని, మనకు సీఎం కేసీఆర్, కేటీఆర్ అండగా ఉన్నారన్నారు. నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేశానని తెలిపారు. పార్టీ ఆత్మీయ సమావేశాలకు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరవుతుండడంతో ప్రతిపక్ష పార్టీలకు మింగుడు పడడంలేదని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో బారాస ప్రభంజనానికి బీజేపీ, కాంగ్రెస్ కొట్టుకపోయే పరిస్థితి ఉందన్నారు. నియోజకవర్గమే నా దేవాలయం అని, ప్రజలే నా దేవుళ్లు వారికి సేవచేసుకోవడమే మహాభాగ్యం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, మండల ఇన్‌చార్జిలు, ముఖ్యనాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు

**రఘునాథపల్లి, మే19 ప్రభాతవార్త :**



నకిలీ విత్తనాలు రైతులకు అమ్మితే కఠినచర్యలు తప్పవని అలాంటి వ్యాపారిపై పీడీయాక్టు నమోదు చేస్తామని జనగామ రూరల్ సీఐ సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపు యజమానులు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ఫర్టిలైజర్ షాపు యజమానులకు ఆయన తెలియచేశారు. మండలంలో ఎవరైనా నకిలీ విత్తనాలు , ఎరువులు అమ్మినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని రైతులను కోరారు. తనిఖీలో ఎస్ఐ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లుట్ల గ్రామాన్ని సందర్శించి తనిఖీచేసిన నోడల్ ఆఫీసర్ మాణిక్‌రాజ్

**లింగాలఘణపురం, మే19 ప్రభాతవార్త :** లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో నోడల్ ఆఫీసర్ మాణిక్‌రాజ్ అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా గ్రామానికి చేస్తున్న అభివృద్ది బాగుందని, వచ్చే క్లీన్ అండ్ గ్రీన్, స్వచ్ఛ భారత్ అవార్డుకి పోటీలో నిలిచి దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని నిరూపించాలని కితాబిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్‌రెడ్డి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, కార్యదర్శి ఎంపీవో, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**భూపాలపల్లి, మే19, ప్రభాతవార్త**

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ వానకాలం సాగు ప్రారంభం అవుతున్న దృష్ట్యా కొందరు వ్యాపారులు, మధ్య దళారులు రైతులను మోసం చేసేందుకు నకిలీ విత్తనాలను విక్రయించే అవకాశం ఉందని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరాను, నాసిరకం ఎరువులను అరికట్టుటకు పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, జిల్లాలో అన్నదాతలు మోసపోకుండా సమర్ధవంతంగా పనిచేయాలని, నకిలీ విత్తనాల విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం నేరాల నియంత్రణపై చేపట్టిన చర్యలు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పారదర్శకంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రజల మన్ననలు పొందే విధంగా పనిచేయాలన్నారు. వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక




దృష్టిసారించి వాటి నియంత్రణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ పనిచేయాలని సూచించారు. అదే విధంగా మహిళల భద్రత కోసం మరింత భరోసా కల్పించటం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని, సత్వర సేవలు అందించాలన్నారు. ఫోక్సో కేసుల్లో విచారణ వేగవంతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, వి శ్రీనివాస్, డీఎస్పీ రాములు, వర్టికల్ డీఎస్పీ కిషోర్‌కుమార్ పలువురు సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

# శానిటేషన్ పనులను ముమ్మరంగా చేపట్టాలి



**భూపాలపల్లి, మే19, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 30 వార్డులలో సీఎం కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం నిర్వహించటం జరుగుతుందని చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డు జవహర్‌నగర్ కాలనీలో శానిటేషన్ పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 19 నుండి 27 వరకు ప్రత్యేక కార్యక్రమంను చేపట్టి పారిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. దోమల నివారణకు చర్యలు, సైడు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయటం, రోడ్లపై గల చెత్తచెదారంను తొలగించటం వంటి పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కమీషనర్ అనిల్‌కుమార్, కౌన్సిలర్‌లు జక్కం రవికుమార్, మేకల రజితమల్లేష్, వార్డు అద్యక్షుడు లక్కం దేవేందర్, జిల్లా నాయకులు పైడిపల్లి రమేష్, పైండ్ల తిరుపతి, తోటపల్లి సమ్మయ్య, రేణిగుంట్ల సంజీవ్, ముత్యాల రాజబాబు, చాగర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-ఎస్ఐ బండారి రాజు**



**రాయపర్తి, మే 19, ప్రభాతవార్త**

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనీ ఎస్సై బండారి రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పెరికెడ్, కొత్తూరు, మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాప్‌లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాసిరకం విత్తనాలు, ఎరువులు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు, ఎరువుల కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు ఖరీదు చేసిన ప్రతీ దానికి రసీదు ఇవ్వాలని ఆయన దుకాణాదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ తుల సంపత్ పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన రాష్ట్ర ఒడ్డెర సంఘం అధ్యక్షులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం జరిగిన కేబినేట్ మీటింగ్‌లో తెలంగాణలో కులవృత్తుల ప్రోత్సహానికి రూ.1 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించగా తమ ఒడ్డెర కులస్తులను కూడా ఈ జాబితాలో చేర్చి ప్రయోజనం చేకూర్చాలని రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్‌లను కలిసి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర ఒడ్డెర సంఘం అధ్యక్షులు వల్లేపు మొగిలి, సంఘ నాయకుల, పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్ర పటానికి విఆర్ఎల పాలాభిషేకం



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి ముత్తారం మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మండలంలోని విఆర్ఎలు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఎస్ మండల జెఎసి అధ్యక్షులు శివ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ సచివాలయంలో తొలిసారిగా జరిగిన కేబినేట్ సమావేశంలో విఆర్ఎలను క్రమబద్ధీకరణ చేయడం, అర్హత బట్టి పదోన్నతులు ఇవ్వడం, వారసులకు ఉద్యోగాల్లోకి తీసుకోవడంపై జూన్ 2లోగా జీవో ఇవ్వాలని సిఎస్‌ను సిఎం కెసిఆర్ ఆదేశించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజు, విఆర్ఎలు శివ, రాజయ్య, అంజి, మణికంఠ, అయోధ్య, రాజు, నారాయణ, స్వప్న, మణీశ్వరీ, శ్రీధర్, సది తదితరులున్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## అస్తమించని సూర్యుడు సుందరయ్య



**భూపాలపల్లి, మే19, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య అసలు పేరు సుందర్‌రామిరెడ్డి ఉన్నప్పటికి ప్రజల మనిషిగా పేదల బంధువుగా ఉండేందుకు సుందరయ్యగా మారారని అన్నారు. సుందరయ్య ఆశయ స్ఫూర్తితో పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చేంత వరకు సీపీఎం ఆద్వర్యంలో పోరాట, ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి వెలిశెట్టి రాజయ్య, కమిటీ సభ్యులు అతికూరి శ్రీకాంత్, రమేష్, కోమల, నరేష్, వెంకటేష్, సుశీల, శేఖర్, శ్రీదర్, సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేయాలి



**కోల్‌బెల్ట్, మే19, ప్రభాతవార్త**

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద శుక్రవారం మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గోదావరిఖనిలో జరిగే 16వ మహాసభలలో తీర్మాణం చేయటం జరుగుతుందని అన్నారు. మారు పేర్లమీద పనిచేస్తున్న కార్మికులకు సరిచేయాలని, అండర్‌గ్రౌండ్‌లో పని చేస్తున్న మైనింగ్ స్టాఫ్, టెక్నిషియన్స్, ఆపరేటర్‌లకు సూటబుల్ జాబ్ కల్పించాలని, గని కార్మికులకు 250 గజాల స్థలంను ఇచ్చి వడ్డీ లేని రుణం అందజేయాలని తీర్మాణం చేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రాములు, వెంకయ్య, భద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మా భూములకు పట్టాలిప్పించండి సార్



మరిపెడ, మే19, ప్రభాతవార్త

తాతలకాలం నుండి అనుభవించుకుంటూ వస్తున్న భూమికి పట్టాలు ఇప్పించండి సార్ అంటూ రైతులు నిరసన తెలుపుతున్న సంఘటన శుక్రవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామ రైతులు జనక స్వామి, మల్లయ్య, పరుశురాములు, చంద్రయ్య, కిరణ్, వెంకన్నలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో నారంరెడ్డి పురుషోత్తంరెడ్డి అతని కుటుంబ సభ్యులు గత 68ఏళ్ల క్రితం మా తాతల తండ్రుల పేరుమీద ఉన్న భూమిని కబ్జాల కాస్తులో ఉంచుకొని దళితులకు దక్కనీయకుండా చేస్తున్నారని ఈ భూమి మాదేనని ప్రభుత్వం మాకు పట్టాలు ఇవ్వాలన్నారు. సర్వేనెంబర్ 23లో 8ఏకరాల 4గుంటల భూమి, 1955లో జినక ముత్తయ్యకు బదులు అనబత్తుల ముత్తయ్యగా పడిందని, ఆనాడు మాతాతతండ్రులు వారి వద్ద పాలేరుగా పనిచేసి వెట్టిచాకిరి చేశారని పెర్కొన్నారు. వారి అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని వేలిముద్రలను తీసుకొని అట్టిభూమిని వారిపేర్లమీదకు మార్చుకున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో అన్మదమ్ముల భూభాగాలు పంచుకుందామని భూమి హద్దులు చూస్తుండగా ఇట్టి విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో భూస్వామి కంగుతిన్నాడని తెలిపారు. మాట్లాడుకుందామంటూ వాయిదాలు వేస్తూ వచ్చారని తెలిపారు. తీరా ఇప్పుడు పట్టా వారిపేరు మీద ఉండడంతో ఏం చేసుకుంటారో చేసుకోండని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇట్టి భూమిపై సమగ్ర విచారణ చేపట్టి నారంరెడ్డి పురుషోత్తంరెడ్డి తండ్రి సీతారంరెడ్డి పేరు మీద ఉన్న పట్టాను రద్దుచేసి మా దళితుల పేరుమీద పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జినక సైదులు, బాబు, యాకన్న, నరేష్, జినక శ్రీను, వెంకన్న, నాగరాజు, బాబు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయించొద్దు

మరిపెడ, మే19, ప్రభాతవార్త



జూన్‌నెలలో విత్తనాల సీజన్ రాబోతున్న తరుణంలో ఇదే అదునుగా భావించి ఎండనకా, వాననకా ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న అమాయక రైతులను విత్తన వ్యాపారస్థులు నకిలీ విత్తనాలు విక్రయించి మోసం చేస్తే సహించేది లేదని మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ వ్యాపారస్థులను హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాయంలో ఆయన మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను మాత్రమే విక్రయించాలన్నారు. ప్రతిరైతు తప్పనిసరిగా కొనుగోలు చేసిన వస్తువులకు రశీదు పొందాలన్నారు. లైసెన్స్ కలిగిన ఆథరైజ్డ్ డీలర్ల వద్ద మాత్రమే రైతులు కొనుగోలు చేయాలన్నారు. అప్పుడే రైతుకు పంటనష్టం జరిగితే నష్టపరిహారం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎమ్మార్పి రేటు కంటే అధిక ధరలకు విక్రయిస్తే పిడియాక్టు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. వ్యాపారస్థులు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేసినా 100కు డయల్ చేయాలని సూచించారు. ఆయన వెంట ఎఈవోలు సైదమ్మ, జావిద్ తదితరులు ఉన్నారు.

### కర్ణాటక సిఎం ప్రమాణస్వీకారానికి బెల్లయ్యకు ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్, మే19

ఈ నెల 20న కర్ణాటక సిఎంగా సిద్దరామయ్య, డిప్యూటి సిఎంగా డికే శివకుమార్‌ల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆదివాసి వైస్‌చైర్మన్, టిపిసిసి అధికార ప్రతినిధి, రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్‌కు ఆహ్వానం పంపారు. బెల్లయ్యనాయక్ రాహుల్ చేపట్టిన జోడోయాత్రలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు యాత్రలో ఉన్నారు. కర్ణాటక ఎన్నికల సందర్భంగా హావేలి జిల్లా హిరే కేరుర్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా పనిచేసి అక్కడి కాంగ్రెస్ అభ్యర్ధిని 15120ఓట్ల మెజార్టీతో గెలిపించాడు. కాంగ్రెస్ అభ్యర్ధి చేతిలో బిజెపికి చెందిన ఆ రాష్ట్ర మంత్రి బిపి పాటిల్‌ను ఓడించాడు. బెల్లయ్యనాయక్ వ్యూహాత్మకంగా వ్యవరించి అక్కడి కాంగ్రెస్ అభ్యర్ధి గెలుపుకు చేసిన కృషి ఫలితమే ఆ నియోజవకర్గంలో కాంగ్రెస్ అభ్యర్ధి విజయం సాధ్యమైంది.

## రైతులకు అండగా రైతుసంఘం

కురవి, మే19, ప్రభాతవార్త



తాలు, తరుగు పేరుతో మిల్లర్లు రైతుల ధాన్యం కటింగ్ చేస్తున్నారని లారీలో ధాన్యం మిల్లర్లు దించుకోవడంలేదని, బస్తాకు కిలో చొప్పున కట్టింగ్ చేస్తున్నారని సీరోలు మండలంలోని కొత్తరు(సి) గ్రామానికి చెందిన రైతులు రైతుసంఘం నాయకులు నల్లు సుధాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే మిలర్లతో మాట్లాడి మిల్లర్లతో ధాన్యం కటింగ్ లేకుండా దించుకుంటామని హామి ఇప్పించారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నల్లుసుధాకర్‌రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు మలిశెట్టి వేణు, నాంపల్లి మల్లయ్య, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## విఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే19, ప్రభాతవార్త

ఐకెపి విఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని తదితర డిమాండ్‌లను నెరవేర్చకపోతే ఈ నెల 22న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్‌లను ముట్టడిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ హెచ్చరించారు. ఐకెపి వివోఏల సమ్మె శుక్రవారానికి 33వ రోజుకు చేరగా సమ్మె శిభిరం వద్ద బతుకమ్మలు పేర్చి ఆట,పాటలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 33రోజులుగా తీవ్రమైన ఎండల్లో సమ్మె జరుగుతుందని అనేకమంది మహిళల ఆరోగ్యం క్షీణిస్తుందని దీనిపై ప్రభుత్వం స్పందిచకపోవడంతోనే ఉద్యమాన్ని ఉదృతం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె ఆగదని రాష్ట్రప్రభుత్వం నిరవదిక సమ్మె పట్ల నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే చర్చలకు పిలిపించి డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌నాయకులు సుధాకర్, కృష్ణవేణి, లలిత, రోజా, శోభ, కౌసల్య, రమేష్, కవిత, దివ్య, అనిత, అక్బర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి, యుఆర్ఎస్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే19, ప్రభాతవార్త

కెజిబివి, యుఆర్ఎస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎన్.స్వప్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేజిబివి, యుఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఎస్‌వోలు, సిఆర్‌టిలు, ఇతర సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పిఆర్సికి అనుగుణంగా బేసిక్‌పే వర్తింపజేయాలని, కేర్‌టేకర్‌లను నియమించాలన్నారు. వార్షిక ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు ఇవ్వాలన్నారు. తదితర సమస్యల పరిష్కారానికై ఈ నెల 22న టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయలాన్నారు. ఈ సమావేశంలో షేక్ యాకుబ్, జిల్లా కార్యదర్శి మంజుల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## పార్టీ నిర్మాణంలో ఆయన సేవలు మరువలేనివి



మహబూబాబాద్ రూరల్, మే19, ప్రభాతవార్త

నిత్యం ప్రజల సమస్యలు పరిష్కారం చూపడమే కాకుండా సిపియం పార్టీ నిర్మాణంలో పుచ్చలపల్లి సుందరయ్య పాత్ర మరువలేనిదని సిపియం పార్టీ మండల కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి అన్నారు. శుక్రవారం మండలపార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దక్షిణభారత దేశంలో కాంగ్రెస్‌పార్టీ నిర్మాణం కోసం చేయని త్యాగం లేదని మనుషుల మధ్య వివక్షత సహించేది కాదని అలాంటి వ్యక్తి అందించిన సేవలను ప్రతి ఒక్కరు నెమరువేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్, వెలిశాల సుధాకర్, చేపూరి గణేష్, చంద నర్సింహరావు, నాగేల్లి సురేష్, రాజేష్, మహేష్, యాకుబ్, రామాచారి, విజయ, నాగమణి, ఎల్లమ్మ, మంగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి వేసవికిట్ పంపిణీ



మహబూబాబాద్, మే19, ప్రభాతవార్త

ఎండ తీవ్రత నుండి ట్రాఫిక్ సిబ్బంది రక్షణ పొందేందుకు చలువ కళ్లద్దాలు, థర్మోస్ వాటర్‌బాటిల్స్, గోడుగులను జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవార్ శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ట్రాఫిక్ సిబ్బంది నిత్యం మండుటెండలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా ఉంటుందని, తీవ్రమైన ఎండల్లో, దుమ్ము,దూళి లెక్కచేయకుండా విధులు నిర్వహించే వారికి వేసవి తాపం నుండి స్వీయ రక్షణ చాలా అవసరం అన్నారు. ఎండకు డీహైడ్రేషన్ కాకుండా నీరు బాగా తాగాలని, వడదెబ్బ వంటి ప్రమాధకర పరిస్థితులకు లోనుకాకుండా ఓఆర్ఎస్, నిమ్మరసం, మజ్జిగలాంటి ద్రవాలు సేవించాలని సూచించారు. రవాణా సాఫిగా సాగుటలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కిలకమైందని వేసవిలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రజలకు మెరుగైన సేవలందించాలని విధి నిర్వహనలో ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, ట్రాఫిక్ ఎస్సై భద్రునాయక్, తొర్రూరు ట్రాఫిక్ ఎస్సై రాంజి, ట్రాపిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రహ్మణసంఘం నూతన కమిటీ ఎన్నిక



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే19, ప్రభాతవార్త

మున్సిపాలిటీలోని 23వ వార్డులో విశ్వబ్రహ్మణసంఘం నూతన కమిటీని వంగాల సోమనర్సయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షునిగా గద్దోజు రాంమూర్తి, ప్రధాన కార్యదర్శిగా వంగాల ప్రభాకర్, కోశాధికారిగా రాఘువాచారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం బలోపెతానికి తమవంతు కృషిచేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

--------

# విఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

నెల్లికుదురు, మే 19, ప్రభాతవార్త



గ్రామాల్లో విఓఏలుగా విధులు నిర్వహిస్తున్న వారిని తక్షణమే సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుడిగంటి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 33వ రోజుకు చేరుకోగా బతుకమ్మ పేర్చి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... .విఓఏలు గ్రామస్థాయిలో మహిళలను ఐఖ్యమత్యం చేసి గ్రామాభివృద్ధి చెందటంలో ఐకేపి విఓఏలు ప్రముఖ పాత్ర వహిస్తారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు రకాల సంక్షేమ పథకాలను గ్రామాల్లోని మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించడం, తిరిగి రుణాలను వసులు చేయించి ప్రభుత్వానికి రికవరీ చేయడంలో విఓఏలు కీలకం అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు సేవలందిస్తున్న విఓఏల న్యాయమైన సమస్యలను తీర్చాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రూ.26వేల వేతనంతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు తిలక్‌బాబు, ఎల్లయ్యలతోపాటు విఏఓలు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వీరుడు పుచ్చలపల్లి

నెల్లికుదురు,మే 19,ప్రభాతవార్త



కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిష్టు నాయకుడు, తెలంగాణ సాయుధపోరాట వీరుడు, స్వాతంత్ర్య సమరయోదుడు, కమ్యూనిష్టు గాంధీగా పేరొందిన నాయకుడని మహా-బాద్ జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న కొనియాడారు. గురువారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38 వర్ధంతిని స్థానిక విశ్రాంతి భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ...కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరరామిరెడ్డిలోని రెడ్డిని అనే కుల సూచికను తోలగించుకుని కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యగా నిరాడంబరతతో జీవనం గడిపుతూ, స్వాతంత్ర్య సమరం లోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. విశా లాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాయడంతోపాటు, భారత పార్లమెంట్ సభ్యునిగా సుధీర్ఘకాలం పనిచేసిన సమయంలో పార్లమెంట్‌కు సైకిల్ మీద వెళ్ళెవాడని ఆయన జ్ఞాపకాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు, సిఐటియు మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబుగౌడ్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.




## వేధింపులతో మహిళ ఆత్మహత్య

నెల్లికుదురు, మే 19, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన వివాహిత మహిళ పొరెండ్ల రజిత (30) కుటుంబ వేధింపులతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ..... మృతురాలు భర్త పొరెండ్ల సతీష్, మృతురాలు అత్త పొరెండ్ల ఉప్పలమ్మ తరచు వేదింపులకు గురిచేయడంతో మనస్థాపానికి గురై శుక్రవారం ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసున్నట్లు, కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చెవిటి,మూగ విద్యార్ధుల మధ్యలో జన్మదిన వేడుక

ఇనుగుర్తి, మే 19, ప్రభాతవార్త



అమ్మ..నాన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, బారాస జిల్లా నాయకులు గంజి శ్రీనివాస్‌రెడ్డి చిన్నకుమార్తె చిరంజీవి నిక్షిప్త పుట్టినరోజు వేడుకను చెవిటి, మూగ విద్యార్ధుల మధ్యలో మండల కేంద్రంలో నిర్వహించుకుని విద్యార్థుల్లో ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వృద్దులతోపాటు హన్మకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో వందలాధి మంది వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....చెవిటి, మూగ విద్యార్ధుల మధ్యలో తన కూమార్తె జన్మధిన వేడుకను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహాకురాలు బండారి రామలీల, ఒయాసిస్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు వద్దిరాజు చంద్రప్రకాష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నర్సింహులపేట, మే 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్నటువంటి 23వేల మంది విఆర్ఏలను రెగ్యులర్ చేస్తామని క్యాబినేట్‌లో సిఎం కేసిఆర్ ప్రకటించడం పట్ల శుక్రవారం మండల కేంద్రంలో విఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభీషేకం నిర్వహించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, ఇర్పాన్, చైతన్య, దివ్య, జనార్ధన్, సుధాకర్, లలిత మోహాన్, క్రిష్ణమూర్తి, వెంకన్న, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ సేవా కార్యక్రమం

తొర్రూరు రూరల్, మే19, ప్రభాతవార్త




మున్సిపాలిటీ కేంద్రంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్ మోహన్ సతీమణి భవాని పుట్టినరోజు సందర్భంగా ఎల్‌వైఆర్ గార్డెన్‌రోడ్డులోని చలివేంద్రం వద్ద 23కూల్‌వాటర్‌క్యాన్లు, 25కేజిల పెరుగన్నం వితరణ చేశారు. ఈ సందర్భంగా కందగట్ల సోమశేఖర్ మాట్లాడుతూ.. ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దామెర సురేష్, రేవూరి శ్రీధర్, పద్మం యాదగిరి, బుధారపు శ్రీను, మోహన్, రాంచంద్రయ్య, రవీందర్, భాస్కర్, ఉమేష్, శంకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

తొర్రూరు రూరల్, మే19, ప్రభాతవార్త




ప్రతి మూడునెలలకు ఒకసారి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం సాదాసీదాగా సాగింది. ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పలు శాఖల అధికారులు పాల్గొని సభలో ప్రజాసమస్యలపై ప్రజాప్రతినిధులు ప్రశ్నలు లేవనెత్తగా సంబందిత అధికారులు సమాదానం ఇచ్చారు. జెడ్పిఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అధికారులు గ్రామ సమస్యలపై చొరవ చూపాలని, గ్రామాల్లో వచ్చే పిర్యాదులపై స్పందించాలని కోరారు. ప్రజాసమస్యలపై తాము ఎన్నిసార్లు ప్రశ్నించినా సమాదానం చెబుతున్నారే తప్పా పరిష్కారం చూపడంలేదని ఎంపిటిసి సబ్యులు, సర్పంచ్‌లు అసహానం వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయపరుచుకుంటూ అభివృద్ధి పనుల్లో ముందుకు సాగాలని మండల అభివృద్ధికి అందరు సహకారం అందించాలని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు నాగేంద్రప్రసాద్, ఎంపివో గౌస్, పశుశాఖ అధికారి వెంకన్ననాయక్, ఏపిఎం ఉపేందర్, ఏపివో పార్ధసారథి తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ పథకాలు దేశానికే ఆదర్శం

నర్సింహులపేట, మే 19, ప్రభాతవార్త



తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు నేడు భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు గుగులోతు రవినాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఫకీరతండ గ్రామపంచాయతీలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.....సిఎం కేసిఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కంటి వెలుగు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా, వృద్ద, వితంతు, వికలాంగల పిన్షన్ల వంటి అనేక పథకాలవైపు భారతదేశంలో రాష్ట్రాలు చూస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, డాక్టర్ స్వామి, రాకేష్, అంగన్‌వాడీ, అశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికను పరిశీలించిన డిఎల్‌పివో

దంతాలపల్లి, మే 19, ప్రభాతవార్త

మండలపరిధిలోని రామాంజపురం గ్రామంలోని స్మశానవాటిక పనులను, ఇంకుడుగుంతల పైప్‌లైన్‌లను మహబూబాబాద్ డిఎల్‌పివో నర్మద శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రకృతివనాలతోపాటు వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. పైప్‌లైన్ లికెజిలను వెంటనే మరామత్తు చేయించాలన్నారు. అలాగే ఉపాధిహామి పనులను ఎండకాక ముందే ముగించుకొని రావాలని సూచించారు. ఆమె వెంట ఎంపిడివో విజయలక్ష్మి, ఈవోపిఆర్‌డి అప్సర్‌పాషా, సర్పంచ్ నాగయ్య, కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.



# మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం

గూడూరు, మే 19, ప్రభాతవార్త
ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రేడింగ్, తరుగు, తేమశాతం నెపంతో రైతులను నిలువునా ముంచుతున్నారని, మిల్లర్లతో కుమ్మక్కైన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు తమ స్వార్థ ప్రయోజనాల కొరకు రైతులకు అన్యాయం చేస్తున్నారని మాజీ కేంద్రమం త్రి పోరిక బలరాంనాయక్ తీవ్రంగా విమరి ్శంచారు. మండలానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం గూడూరు, అయోధ్యాపురం ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పిఏసీఎస్, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులపై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి నిర్దేశిత తేమశాతం వచ్చే ంత వరకు ఆరబెట్టి కాంటా పెట్టిన తర్వాత ఎ గ్రేడ్ ధాన్యాన్ని కూడా సి గ్రేడ్ ధాన్యంగా చూపిస్తూ మిల్లులకు తరలిస్తున్నారని, తరుగు పేరుతో కుచ్చుటోపి పెడుతున్నారని ఆరోపించారు. మిల్లర్లతో అందరు కుమ్మక్కై ఈ తతంగం నడిపిస్తున్నారన్నారు. ఇలాంటి అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు కూడా ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల సందర్శన తర్వాత రైతులకు ఏ విధంగా అన్యాయం జరుగుతున్నదన్న విశయం స్పష్టమైందన్నారు. ఎవరి కమీషన్లకు వారు కక్కుర్తి పడుతూ రైతులను నష్టపరుసు్తన్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ రైతుకు అండగా నిలబడి



పోరాడుతుందన్నారు. అధికారులు ఏ గ్రేడ్ ధాన్యంగా ధృవీకరించిన ధాన్యాన్ని కూడా సి గ్రేడ్‌గా చూపుతూ యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్న తీరును ఎండగడతామన్నారు. రైతులకు న్యాయం జరిగేవరకు తమ పోరా టం కొనసాగుతూనే ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు రాధ, మేకల వీరన్న, బీరం శ్రీపాల్‌రెడ్డి, వేం శ్రీనివాసరెడ్డి, అమరేందర్‌రెడ్డి, యాకాంబ్రం, శ్రీనివాస్, కన్నెబోయిన వెంకన్న, చంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల్లో సైతం ఉపాధ్యాయుడి సేవలు



గూడూరు, మే 19, ప్రభాతవార్త
పాఠశాలలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ మండలంలోని పాటిమీదిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్ తన సేవలను విద్యార్థులకు అందిస్తున్నాడు. సెలవుల పేరుతో తమ పాఠశాల విద్యార్థులు బయట తిరుగుతూ నేర్చుకున్న పాఠాలను మర్చి పోకుండా ఉంచేందుకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తున్న ఈ ఉపాధ్యాయుడు వారికి పాఠాలు భోధిస్తున్నాడు. గ్రామంలోని చెట్ల నీడలనే వేదికగా చేసుకొని విద్యార్థులకు బేసిక్స్ రాయించడం, చదివించడం చేస్తున్నాడు. అయితే పిల్లలను ఆకర్షించేందుకు ఓ వాట్సాప్ గ్రూప్‌ను కూడా క్రియేట్ చేసి దాని ద్వారా ప్రతి నిత్యం వారికి టచ్‌లో ఉంటూ వారి పాఠ్యాంశాలకు సంబంధించిన సూచనలు ఇస్తూ వారి అనుమానాలను నివృత్తి చేసు్తన్నట్లు ఉపాధ్యాయుడు గోపినాథ్ తెలిపాడు. ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ పేరుతో చిన్నచిన్న సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న తాను తన వృత్తి ధర్మంలో భాగంగా వేసవి సెలవుల్లో కూడా తమ విద్యార్థులతో గడుపుతున్నట్లు గోపినాథ్ తెలిపాడు.

# మండలాల్లో వీఆర్ఏల సంబురాలు

గూడూరు, మే 19, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం తమ సర్వీసులను రెగ్యులర్ చేస్తూ చర్యలు తీసుకోవడాన్ని హర్షిస్తూ మండలంలోని వీఆర్ఎలు శుక్రవారం గూడూరులో సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు స్థానిక అధికార పార్టీ నాయకులతో కలిసి గూడూరు బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్ బొమ్మలతో ఉన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసారు. వీఆర్ఎల సంఘం జిల్లా కోకన్వీనర్ దారావత్ జుంకీలాల్ ఆధ్వర ్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, సంపత్‌రావు, కటార్‌సింగ్, ఎదునూరి వెంకన్న,



వీఆర్ఎల మండల సంఘం నాయకులు పడిగె శ్రీను, దారావత్ రవి, వీఆర్ఎలు పాల్గొన్నారు.

**గంగారంలో...**

గంగారం తహసీల్ కార్యాలయం వద్ద ఆ మండలానికి చెందిన వీఆర్ఎలు శుక్రవారం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తమ సర్వీసులను రెగు ్యలర్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల సిఎం కెసిఆర్‌కు, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఎలు ఈసం శ్రీనివాస్, దుర ్గం ముత్తయ్య, దుర్గం సమ్మయ్య, మద్దెల సమ్మయ్య, జగనం పాపారావు పాల్గొన్నారు.

**కేసముద్రంలో...**

వీఆర్ఎల రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా మండల కమిటి చైర్మన్ మాదారపు రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం కేసముద్రం తహసీల్ కార్యాలయం వద్ద సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, బుచ్చయ్య, స్వప్న, సరిత,శ్వేత, విమల,చంద్రకళ, సమ్మయ్య, భాస్కర్, యుగేందర్, సారయ్య, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మలతో విఓఎల నిరసన



గూడూరు, మే 19, ప్రభాతవార్త
తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐకెపి విఓఎలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 33వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా గూడూరు మండలంలోని ఐకెపి విఓఎలు కూడా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలో తమ సమ్మెను కొనసాగిస్తున్నారు. పలు రూపాల్లో ప్రభుత్వానికి తమ నిరసనలను తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం సమ్మె శిబిరంలో విఓఎలు బతుకమ్మలను ప్రదర్శించి నిరసన వ్యక్తం చేసారు. బతుకమ్మ పాటలతో శిబిరంలో బతుకమ్మ ఆట ఆడారు. తమ నిరవధిక సమ్మె పట్ల ప్రభుత్వం పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తున్నదని, తమ డిమాండ్లను పరిష్కరించుకునేంత వరకు తమ ఆందోళన విరమించేది లేదని విఓఎల సంఘ మండలశాఖ ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు.

## సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



ఏటూర్‌నాగారం, మే 19, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏలు శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా వీఆర్ఏల సంఘం ప్రధాన కార్యదర్శి గంపల శంకర్ మాట్లాడుతూ వీఆర్ఏలను క్రమబద్దీకరిస్తూ క్యాబినేట్‌లో సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం వల్ల ఎంతో మంది వీఆర్ఏలకు లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం మండల అ ధ్యక్షులు జబ్బ నాగేశ్వరావు, మండల ఉపాధ్యక్షులు బత్తుల కృష్ణ, కుమ్మరి వెంకటయ్య, గద్దల కృష్ణ, బండెల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బలరాంనాయక్



కేసముద్రం, మే 19, ప్రభాతవార్త
ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కేసముద్రంకు చెందిన కందుకూరి శంకరాచారి కుటుంబ సభ్యులను మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ శుక్రవారం పరామరి ్శంచారు. మృతుడి భార్య, పిల్లలతో మాట్లాడి వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రూ.5వేల ఆర్థికసాయం వారికి అందజేసారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, మసాడి శ్రీనివాస్, రాంబాబు, పాషా, శ్రీనివాస్,పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

కేసముద్రం, మే 19, ప్రభాతవార్త
మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు ఈనెల 20న మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ శంకుస్థాపన చేయనున్నట్లు సర్పంచ్ రావుల విజితరవిచందర్‌రెడ్డి తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామానికి చెందిన వార్డు సభ్యులు, డ్వాక్రా గ్రూపుల సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పెద్దెత్తున తరలిరావాలని సర్పంచ్ కోరారు.

# జిల్లాలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ బృందం పర్యటన

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోడల్ అధికారి (జాయింట్ సెక్రటరీ) మాణిక్‌రాజ్, ఇద్దరు సభ్యులతో కూడిన బృందం శుక్రవారం పర్యటించారు. ఈసందర్భంగా జిల్లాలో నీటి వనరుల పెంపుదల ఆవశ్యకత కుంటలు, చెరువులు, చెక్‌డ్యాంలు, ప్రభుత్వ భవనాలలో వర్షపునీటిని ఇంకుడు గుంతలకు మళ్లించడం, సామాజిక ఇంకుడు గుంతలు, అమృత్‌సరోవర్ పథకం అమలు తీరును, నీటి ఆధారిత వ్యవసాయం, ఉద్యానవన డ్రిప్ ఇరిగేషనన, వాటర్ మేనేజ్మెంట్ సిస్టంలను పరిశీలించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకు వచ్చిన కేంద్రం బృందం సభ్యులకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ బోకేతోస్వాగతం పలికారు. అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత విభాగాలు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఫారెస్ట్ వ్యవసాయశాఖ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఉద్యానవనశాఖ ఇరిగేషన్ అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించి నీటి వనరుల పెంపుదల తీసుకుంటున్న చర్యల గురించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ తిలకించారు. ఈసందర్భంగా జాయింట్ సెక్రటరీ మాణిక్‌రాజు మాట్లాడుతూ జిల్లాలో వాటర్ సంబంధిత వనరులను సమృద్ధిగా ఉపయోగించుకోవాలని, గ్రౌండ్ వాటర్‌ను పెంపొందించుకునేందుకు రూపొందించిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తద్వారా గ్రౌండ్ వాటర్‌పెరిగి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, ప్రభుత్వ కార్యాలయాల్లో వర్షపునీటిని ఇంకుడు గుంతలోకి మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలిసి బచ్చన్నపేట మండలం మాన్‌సాన్‌పల్లి, కాశీంపల్లి గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, అటవీశాఖ ద్వారా చేపడుతున్న వాటర్ మేనేజ్మెంట్ సిస్టమ్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ పర్యటనలో ఆయన వెంట డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, ఉద్యానవన శాక అధికారిణి కెఆర్.లత, ఏపీడీ నూరుద్దీన్, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.







# ఈనెల 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

ఏటూర్‌నాగారం, మే 19, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ములుగు జిల్లాలో మండల స్థాయి సీఎం కప్ 2023 క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయని, ఈ నెల 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఏటూర్‌నాగారంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రీడలలో మండల స్థాయిలో విజేతలైన ఐదు ఈవెంట్లతో పాటు అధనంగా మరో 6 ఈవెంట్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడా కారులు నేరుగా రావాల్సి ఉంటుందని, బాస్కెబాల్, బ్యాడ్మెంటన్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, సిమ్మింగ్, రెజ్లింగ్ మరియు ( ఫుడ్ బాల్ ఉమెన్స్) కావున ములుగు జిల్లాలోని 15 నుంచి 36 సంవత్సరాలలోపు క్రీడా కారులు,విద్యార్థులు ఈ అవకాకావాన్ని సధ్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడలలో పాల్గొన్న వారికి పాటిస్పేషన్ సర్టిఫికెట్లు, మెరిట్ సర్టిఫికెట్లు ఇవ్వబడుతాయని తెలిపారు. ప్రథమ స్థాయిలో గెలిచిన వారిని రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపడం జరుగుతుందని తెలిపారు.

# మెడికల్ కళాశాల పనులు గడువులోగా పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, మే19, ప్రభాతవార్త

మెడికల్ కళాశాల పనులు నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని తొర్రూరు రోడ్డులో నిర్మిస్తున్న కళాశాల పనులను కలెక్టర్ సంబందిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సుమారు 700పడకలకు పైగా 30ఎకరాలలో చేపట్టిన మెడికల్ కళాశాల నిరుపేదలకు అందుబాటులోకి రానుందని, వైద్య సౌకర్యాలు త్వరితగతిన అందించేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. అదేవిధంగా వైద్య విద్యార్థులకు సౌకర్యాలు కూడా సమకూర్చాల్సి ఉన్నందున పనులు నాణ్యతతో వేగవంతంగా చేపట్టాలన్నారు. పూర్తి ఏజెన్సి ప్రాంతంగా నిరుపేదలు ఎక్కువగా ఉండే మహబూబాబాద్ వైద్య సౌకర్యాలతో త్వరలో మెడికల్ కళాశాల అందుబాటులోకి రానున్నందున అభివృద్ధి వేగవంతంగా ఉండనుందన్నారు. కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్, రోడ్లుభవనాల శాఖ అధికారి తానేశ్వర్, ఉమామహేష్, తహశీల్దారు ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాధకరంగా మారిన విద్యుత్ స్థంభం

మహబూబాబాద్, మే19, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని మన్మోహన్‌రెడ్డి కాంప్లెక్స్ వద్ద విద్యుత్ స్థంభం ప్రమాధకర స్థితికి చేరింది. విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నవించినా కనీస స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వేసవిలో వీస్తున్న గాలివానలకు ఎప్పుడు విరిగి పడుతుందోనని ప్రజలు భయబ్రాంతులకు లోనవుతున్నారు. ఏ క్షణం ఏం జరుగుతోందోనని స్థానిక ప్రజానీకం బిక్కుబిక్కుమంటూ భయాందోళనలో కాలం వెళ్లదీస్తున్నామని వాపోయారు. పట్టణ నడిబొడ్డున ఉన్న స్థభాన్నే పట్టించుకొని అధికారులు శివారు కాలనీల పరిస్థితి ఎలా ఉందో దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది. ఇంతటి ప్రమాధకర స్థితిలో ఉన్న విద్యుత్ స్థంభాన్ని చూసి కూడా ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడోద్దని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా తుప్పుపట్టిన విద్యుత్ స్థంభాన్ని తొలగించి కొత్త స్థంభాన్ని వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టర్ ఆదేశాలు లెక్కచేయని అధికారులు..!

## కాంట్రాక్టర్‌కు కొమ్ముకాస్తున్న అధికారులు..!!

## నిబంధనలకు విరుద్ధంగా కుంటమట్టి తరలింపు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ మండలం చీటకోడూరు గ్రామంలోని రామప్పకుంట నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నా కాంట్రాక్టర్‌పై అధికారులు చర్యలు తీసుకోకుండా కల్లుమూసుకుంటున్నారు. గత మూడురోజుల క్రితం కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు కుంటను సందర్శించి కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో సదరు కాంట్రాక్టర్ ఇరిగేషన్ అధికారుల పేరుచెప్పి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్‌లను రాత్రికి రాత్రి ఊరు దాటించారు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులతో కలిసి జాయింట్ విచారణ చేసి తప్పుజరిగితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పి తూతూ మంత్రంగా విచారణ చేసినా కుంటలో రెండు అడుగుల లోతు మాత్రమే మట్టిని తీయాలని చెప్పామని, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించి అధిక లోతులో హిటాచ్చీతో తవ్వి మట్టిని తరలించారని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోకపోగా కాంట్రాక్టర్‌కు కొమ్ముకాస్తు ఇరిగేషన్ శాఖ అధికారులు వ్యవహరించే తీరు సరిగా లేదని గ్రామ రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని కుంటలో మట్టి తరలింపును నిలుపుదల చేయాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.





# టీబీ రహిత జిల్లాగా పేరు తేవాలి

భూపాలపల్లి, మే19, ప్రభాతవార్త

జిల్లాలోని పిహెచ్‌సి వారిగా టీబీ పరీక్షలు నిర్వహించి వారి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచి, టీబీ బారిన పడిన వారికి మందులను పంపిణీ చేసి టీబీ రహిత జిల్లాగా పేరు తేవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శుక్రవారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ టీబీ పరీక్షలు నిర్వహించిన అనంతరం నిర్ధారణ మేరకు తగు సలహాలు, సూచనలు చేసి మందులను అందజేయాలని, ఈవిషయంను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. జిల్లాలోని మహాముత్తారం, పలిమెల, మల్హార్ మండలాల్లో సబ్ సెంటర్‌లకు దూరంగా ఉండే ఆదివాసీ గ్రామాలను గుర్తించి నిరంతరం వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ దనసరి శ్రీరాం, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కోమురయ్య, పిఓఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అన్వేషిని, డాక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.



# తడిపొడి పద్ధతిలో వరి సాగు ఎంతో లాభదాయకం

## ఏవో సూర్యనారాయణ

చెన్నారావుపేట, మే 19, ప్రభాతవార్త

వరి పంటను తడి పొడి పద్ధతిలో సాగు చేయడం ద్వారా నీటి వృధా, విద్యుత్ ఆదాతో పాటు పంట దిగుబడి పెరిగి లాభదాయకంగా ఉంటుందని చెన్నారావుపేట వ్యవసాయ అధికారి సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండలం తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో పోతన ఎడ్యుకేషన్ సొసైటి వరంగల్ ఆధ్వర్యంలో రైతులకు తడి పొడి పద్ధతిలో వరి సాగు విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరికి నీల్లు ఎక్కువగా పెట్టడం వల్ల వరి వైర్లకు ఆక్సిజన్ అందక మిథయిల్ వాయువు ఉద్పతి పెరిగి వాతావరణం కాలుష్యం అవుతుందని, తడి పొడి పద్ధతి విధానం వల్ల నీటి వృధాను అరికట్టవచ్చని అన్నారు. పోతన ఎడ్యూకేషన్ సొసైటి అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాట్లాడుతూ రైతులు తడిపొడి పద్ధతిలో వరి సాగు చేయాలని నీటి యజమాన్య పద్ధతిలో కొలమానానికి 12 అంగుళాల వైపున రైతులకు ఉచితంగా అందిస్తామని ఈ పద్ధతి ద్వారా వరి సాగు చేస్తున్న రైతులకు సంవత్సరానికి ఎకరానికి 800 రూపాయలు సిసిఎక్స్ సంస్థ ద్వారా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రఘు, సీసీఎక్స్ జిల్లా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ దేవేందర్, రవీందర్, భరత్, రైతులు పాల్గొన్నారు.